## మన్మోహన్‌కు ప్రముఖుల

# నివాళి



2వ పేజీలో...



- ఇంటికి వెళ్లి నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము
- ప్రధాని మోడీ, అమిత్ షా తదితరుల శ్రద్ధాంజలి
- కేబినెట్ భేటీలో ఘనంగా నివాళి
- వారంపాటు దేశంలో సంతాపదినాలు
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
- ప్రధాన కార్యాలయాలపై జాతీయజెండా అవనతం

న్యూఢిల్లీ, యదార్ధవాది ప్రతినిధి, డిసెంబర్27 : భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ పార్ధివదేహానికి ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తదితర ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతిపై రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూయడంతో దేశ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు.





## మన్మోహన్‌తో విడదీయరాని

# బంధం

- ఇరుదేశాల బంధం బలోపేతం
- అగ్రరాజ్యం అమెరికా నివాళి

యూఎస్-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం

వాషింగ్టన్,డిసెంబర్27 : ప్రముఖ ఆర్థికవేత్త, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపట్ల అగ్రరాజ్యం అమెరికా సంతాపం వ్యక్తం చేసింది. యూఎస్-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం చేయడంలో మన్మోహన్ సింగ్ గ్రేట్ ఛాంపియన్ అని కొనియాడింది. ఈ మేరకు యునైటెడ్ స్టేట్స్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆంటోనీ బ్లింకెన్ ఒక ప్రకటన విడుదల చేశారు. గత రెండు దశాబ్దాలలో భారత్, అమెరికా మధ్య అధునాతన సంబంధానికి పునాది వేయడంలో డాక్టర్ సింగ్ సహకారాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 'మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణించినందుకు భారతదేశ ప్రజలకు యునైటెడ్ స్టేట్స్ హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తోంది.

2వ పేజీలో...



2వ పేజీలో...

## మన్మోహన్‌కు సోనియా, రాహుల్

# నివాళి

**ఖర్గే తదితరులు శ్రద్ధాంజలి**
**నేడు ఎఐసిసి కార్యాలయానికి పార్థివదేహం**

న్యూఢిల్లీ, యాదార్థవాది ప్రతినిధి, డిసెంబర్27 : భారత మాజీ ప్రధానమంత్రి, దేశ ఆర్థిక సంస్కరణల రూపకర్త మన్మోహన్ సింగ్ (92) పార్థివ దేహానికి కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నివాళులు అర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ 'మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా అపారమైన జ్ఞానం, సమగ్రతతో భారతదేశాన్ని అభివృద్ధి వైపు నడిపించారు. ఆయనలోని వినయం, ఆర్థికశాస్త్రంపై ఆయనకున్న లోతైన అవగాహన దేశానికి స్ఫూర్తినిచ్చాయి. నా జీవితంలో ఎంతో ముఖ్యమైన ఓ గురువును కోల్పోయాను' అని అన్నారు. ప్రియాంకా గాంధీ వాద్రా, ఆమె భర్త రాబర్ట్ వాద్రా సైతం మన్మోహన్ నివాసానికి చేరుకున్నారు.



## మన్మోహన్ సింగ్ భౌతికకాయానికి నివాళులర్పించిన

# సీఎం చంద్రబాబు

2వ పేజీలో...



2వ పేజీలో...

## కానిస్టేబుల్ వేధింపులు

### పిహెచ్‌డి విద్యార్థి

# బలవన్మరణం

కేసు నమోదు చేసి పోలీసుల దర్యాప్తు

## నల్లబెల్లి మండలం లో పులి సంచారం



నల్లబెల్లి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27: వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగుడెం పరిసర గ్రామాల్లోని పంట పొలాల్లో పులి సంచరిస్తున్నట్లు రైతులు తెలిపారు. శుక్రవారం ఉదయం పంట పొలాల వద్దకు వెళ్లిన రైతులు పులి అడుగులను గుర్తించారు. భయాందోళనకు గురైన రైతులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న నర్సంపేట రేంజ్ ఆఫీసర్ రవికిరణ్ పంట పొలాల్లో ఉన్న అడుగులను పరిశీలించి అవి పులి అడుగులే అని నిర్ధారించారు. పులి సంచారం నిజమే అని ఫారెస్ట్ అధికారులు నిర్ధారించడంతో స్థానిక ఎస్సై గోవర్ధన్ రుద్రగూడెం గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ పనులు త్వరగా ముగించుకొని చీకటి పడకముందే ఇళ్లకు చేరుకోవాలని గ్రామాల్లో దండోరా వేయించారు.



2వ పేజీలో...

## ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసు

## 31 వరకు కెటిఆర్‌ను

# అరెస్ట్ చేయొద్దు

### హైకోర్టులో విచారణ.. 31కి వాయిదా

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27: ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కేటీఆర్‌ను ఈనెల 31 వరకు అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. విచారణను డిసెంబర్ 31కి వాయిదా వేసింది. కాగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి ఇప్పటికే హైకోర్టు డిసెంబర్ 30 వరకు కేటీఆర్‌కు నాట్ టు అరెస్ట్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, అరెస్ట్ చేయవద్దని గత విచారణలో హైకోర్టు ఆదేశించింది. శుక్రవారం ఫార్ములా ఈరేస్ కేసు హైకోర్టులో విచారణకు రాగా.. ఏసీబీ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు.



2వ పేజీలో...

## విరాళాల్లో బీజేపీ తర్వాత

# బీఆర్ఎస్సే

హైదరాబాద్, యదార్థవాది ప్రతి నిధి, డిసెంబర్ 27: పార్టీలు మనుగడ కోసం, కార్యక్రమాల నిర్వహణ కోసం విరాళాలు స్వీకరిస్తాయి. పార్టీ కార్యకర్తల నుంచి సభ్యత్వం రూపొంలో నిధులు సమకూర్చుకుంటాయి. ఇక కొందరు వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, అభిమానులు, ఎన్నారైలు కూడా పార్టీలకు స్వచ్ఛందంగా విరాళాలు ఇస్తుంటారు. ఇలా సేకరించిన నిధులతో పార్టీలు కార్యక్రమాలు నిర్వహిస్తుంటాయి. 2023?24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన విరాళాల వివరాలు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా వెల్లడయ్యాయి. అత్యధిక విరాళాలతో బీజేపీ దేశంలో మొదటి స్థానంలో నిలిచింది.



## మన్మోహన్ హయాంలో

# చారిత్రక నిర్ణయాలు

**సమాచారహక్కు చట్టం...**
**ఉపాధి హామీ**
**విశిష్ట గుర్తింపు కార్డు**
**ఆధార్‌కు శ్రీకారం**

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27: మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక విధానాలపై చెరగని ముద్ర వేశారు. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గ్టటెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపారు. ప్రధానిగా పదేళ్లు సేవలందించిన ఆయన దేశ చరిత్రలో ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకున్నారు. దేశాభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. దేశానికి సరికొత్త దశ, దిశ చూపిన ప్రధానిగా చరిత్రలో నిలిచిపోయారు.2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ మొదటి పర్యాయంలోనే దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి సమాచారాన్ని తెలుసుకునే హక్కు సామాన్యులకు ఉండాలనే లక్ష్యంతో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారు.

2వ పేజీలో...



మరింత బలపర్చిన వారిలో మన్మోహన్ సింగ్ ఒకరు. భారత దేశ అభివృద్ధికి ఆయన గొప్ప పునాదులు వేశారు. యుఎస్-ఇండియా పౌర అణు సహకార ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లడంలో మన్మోహన్ సింగ్ కీలకంగా వ్యవహరించారు. ఈ ఒప్పందం భారత్ అమెరికాల మధ్య బంధాన్ని మరింత దృఢంగా చేసింది. ఆర్థిక సంస్కరణలతో భారత వేగవంతమైన ఆర్థిక వృద్ధికి దోహదపడిన మన్మోహన్ సింగ్ ఎప్పటికి గుర్తు ఉండిపోతారు. ఇండియా, యునైటెడ్ స్టేట్స్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడం కోసం కృషి చేసిన మన్మోహన్ సింగ్ అంకితభావాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటాం' అనిపేర్కొన్నారు. సరికొత్త ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశ, దశ చూపిన ప్రధానిగా మన్మోహన్ సింగ్‌ను ఈ చరిత్ర ఎన్నటికీ గుర్తుంచుకుంటుంది. ఇక, ఆయన హయాంలో అమెరికాతో జరిగిన 'ప్రధాని చెబితే ప్రజలు తప్పకుండా వింటారనే మాటను మీరు నిజం చేశారని ఈ వేదికపై నుంచి నేను బలంగా చెబుతున్నా' అని ప్రశంసించారు. ఆ తర్వాత తాను రాసిన 'ఎ ప్రామిస్డ్ ల్యాండ్' పుస్తకంలోనూ మన్మోహన్ గురించి ఒబామా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన అసాధారణ ప్రతిభ కలిగిన నిజాయతీపరుడు అని అభివర్ణించారు. భారత ప్రజల శ్రేయస్సు, ఆర్థిక సంస్కరణల కోసం ఆయన నిబద్ధతతో పనిచేశారని ప్రశంసించారు. తన సంస్కరణలతో ఎంతోమందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చారన్నారు. తెలివైన, ఆలోచనాత్మక మైన, కపటం లేని నిజాయతీతో కూడిన వ్యక్తిత్వం మన్మోహన్ సొంతమని కొనియాడారు. 1998లో భారత్ పోఖ్రాన్ 2 అణుపరీక్షలు నిర్వహించింది. దీనిపై అప్పట్లో అగ్రరాజ్యం ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ క్రమంలోనే అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ మనపై పాక్షిక ఆంక్షలు విధించింది. అయితే, అమెరికాతో మన్మోహన్ చేసుకున్న అణుఒప్పందం తర్వాత భారత్‌పై ఉన్న ఈ ఆంక్షలు తొలగిపోయాయి.

2022?23లో అందుకున్న మొత్తానికి మూడు రెట్లు ఎక్కువ. ఇక భారత రాష్ట్ర సమితి రూ. 580 కోట్లతో దేశంలోనే అత్యధిక విరాళాలు పొందిన రెండో పార్టీగా నిలిచింది. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ కేవలం రూ. 289 కోట్లతో మూడోస్థానంలో ఉంఇ. కాంగ్రెస్‌కు గతేడాది 20 వేలు అంతకన్నా ఎక్కువ విరాళాల రూపాంలో రూ. 79.9 కోట్లు మాత్రమే వచ్చాయి. ఈ మొత్తం కన్నా కాంగ్రెస్ కన్నా బీజేపీకి 776.82 శాతం ఎక్కువ విరాళాలు అందాయి.ట్రస్ట్‌లు జాతీయ పార్టీలు అయిన బీజేపీ, కాంగ్రెస్‌కు ఎక్కువగా విరాళాలు అందించాయని ఎన్నికల సంఘం డేటా చెబుతోంది. అందులో బీజేపీకి రూ. 723 కోట్లు రాగా, కాంగ్రెస్‌కు రూ. 156 కోట్లు ప్రూడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ విరాళంగా ఇచ్చింది. ఇక ఇతర పార్టీల విషయానికి వస్తె ఆమ్ ఆద్మీ పార్టీకి 2023?24 సంవత్సరానికి రూ. 11.1 కోట్ల విలువైన విరాళాలు అందాయి. గతేడాది ఆప్‌కు రూ. 37.1 కోట్ల విరాళాలు వచ్చాయి. ఈ ఏడాది బాగా తగ్గిపోయాయి. ఇక సీపీఎం 2022?23లో రూ. 6.1 కోట్లు విరాళం పొందగా, ఈ ఏడాది రూ. 7.6 కోట్లు పొందింది.ఎలక్టోరల్ బాండ్ల వివరాలు వెల్లడించే అవసరం లేదని గతంలో కేంద్రం తెలిపింది. కానీ, ఈ విషయంపై విపక్షాలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. విరాళాల వివరాలు రహస్యంగా ఉంచడం ఎందుకని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. వివరాలు వెల్లడించాలని ఈసీని ఆదేశించింది. దీంతో ఈసీ ఈ ఏడాది పార్టీకి వచ్చిన వివరాలను వెల్లడించింది. ఈమేరక వెబ్‌సైట్‌లో పొందుపర్చింది.

# మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి



ఆయన పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరంద్రమోదీ నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లిన వీరు.. ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరఫున, దేశ ప్రజల తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోదీ తెలిపారు. అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో

**మొదటిపేజీ తరువాయి...**

నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ అత్యవసరంగా సమావేశమై ఘనంగా నివాళి అర్పించింది. వారంపాటు సంతాపదినాలు ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. అటు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయజెండాను సగానికి దించారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గత రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడించింది. ఆయన మృతికి సంతాప సూచికంగా 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారం రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

# మన్మోహన్ మృతికి కాంగ్రెస్ సంతాపం

**వారంపాటు రాజకీయకార్యకలాపలకు దూరం**

**పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వెల్లడి**




హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27: మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతితో వారం రోజుల పాటు సంతాప దినాలుగా కాంగ్రెస్ ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వం కార్యాలయాలకు, విద్యాసంస్థలకు శుక్రవారం సెలవును ప్రకటించారు. నేటి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలతో పాటు జనవరి 3వ తేదీ వరకు అన్ని రాజకీయ కార్యక్రమాలు రద్దు చేస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతికి ఆయన సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ సద్గుణం, నిష్కళంకమైన చిత్తశుద్ధి ఉన్న వ్యక్తి అని అన్నారు. నవ భారతదేశానికి నిజమైన వాస్తుశిల్పిలలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒకరని అన్నారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం వార్త తనను తీవ్ర దిగ్భాం÷-రతికి గురిచేసినట్లు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గ్టటెక్కించిన మహా ఆర్థిక మేధావిగా ఆయన్ను కొనియాడారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికీ మరిచిపోదన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలన్నారు.

## ట్రాఫిక్ ఉల్లంఘనలపై పోలీసుల స్పెషల్ డ్రైవ్

సిద్దిపేట యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27: త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, నెంబరు ప్లేట్లులేని వాహనాలపై, మరియు నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలపై, శుక్రవారం నాడు సిద్దిపేట ఓల్డ్ బస్టాండ్ వద్ద, ముస్తాబాద్ చౌరస్తాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు ఈ కార్యాక్రమంలో సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు. తరువాత పోలీస్ స్టేషన్లో వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి. నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. వాహన తనిఖీలలో 13 వాహనాలపై పెండింగ్ ఉన్న 32 చాలాన్లను క్లియర్ చేసి 12,500 జరిమానా డబ్బులు కట్టించారు. నెంబర్ ప్లేట్ నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మోటార్ సైకిల్ పై ముగ్గురు ప్రయాణించ వద్దని, వాహనం నడిపే ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంబడి ఉంచుకోవాలని త్రిబుల్ రైడింగ్, మరియు రాష్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు

## ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసు

**మొదటిపేజీ తరువాయి...**

అలాగే ఏసీబీ మరో పిటిషన్ కూడా దాఖలు చేసింది. కేటీఆర్ నాట్ టు అరెస్ట్ ఆదేశాలను ఎత్తివేయాలని పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌కు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 31 వరకు వాయిదా వేసింది. ఇప్పటి వరకు 30 వరకు ఉన్న నాట్ టు అరెస్ట్‌ను.. మరొక్క రోజుకు హైకోర్టు ధర్మాసనం పొడిగించింది. ఈనెల 31న నాట్ టు అరెస్ట్ పిటిషన్‌పైన అలాగే ఫార్ములా ఈ రేసింగ్‌కు సంబంధించి నమోదైన కౌంటర్‌పై కూడా హైకోర్టు పూర్తి స్థాయిలో విచారణ జరపనుంది. ఇప్పటి వరకు ఫార్ములా ఈరేస్ వ్యవహారానికి సంబంధించి సుదీర్ఘంగా వాదనలు వినిపించిన తర్వాత కేటీఆర్‌కు హైకోర్టు స్వల్ప ఊరటనిచ్చింది. అయితే దాన్ని కూడా ఎత్తివేయాలని, పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఏసీబీ పిటిషన్‌లో పేర్కొంది. ఈ సమయంలో కేటీఆర్‌కు బెయిల్ మంజూరు చేసినా, రిలీఫ్ ఇచ్చినా, నాట్ టు అరెస్ట్ ఇచ్చినా విచారణకు ఇబ్బందికర వాతావరణం ఉంటుందని ఏసీబీ వెల్లడించింది. నాట్ టు అరెస్ట్‌ను ఎత్తివేయాలని ఏసీబీ మరో పిటిషన్‌ను వేసింది. ఆ పిటిషన్‌కు సంబంధించి ప్రతివాదిగా కేటీఆర్‌ను చేర్చారు. దీంతో కేటీఆర్ కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. డిసెంబర్ 31న ఫార్ములా ఈ కార్ రేస్‌పై ప్రభుత్వం వేసిన పిటిషన్‌పైన వాదనలు కొనసాగుతాయి. అలాగే నాట్ టు అరెస్ట్‌పై కేటీఆర్ కౌంటర్ దాఖలు చేసిన తర్వాత వాదనలు జరుగనున్నాయి. ఈ రెండు అంశాలపై డిసెంబర్ 31న ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత తెలంగాణ హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుంది అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# మన్మోహన్ హయాంలో చారిత్రక నిర్ణయాలు

**మొదటిపేజీ తరువాయి...**

గ్రామీణ ప్రజలకు వ్యవసాయేతర ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో చారిత్రక ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టారు. ప్రతి పౌరుడికి ఒక విశిష్ఠ గుర్తింపు సంఖ్య ఉండాలని ఆధార్ వ్యవస్థను తీసుకొచ్చారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యం కోసం నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ చేపట్టారు. మన్మోహన్ సింగ్ పాలనాకాలంలోనే దేశంలో 3జీ, 4జీ సేవల ప్రారంభంతో మొబైల్ సాంకేతిక విప్లవం ఊపందుకుంది. ప్రైవేటు పాఠశాలల్లోనూ కొందరు పేద విద్యార్థులకు ఉచితంగా చదువుకునేలా నిబంధనలు రూపొందించింది. సామాన్యుడి చేతికి పాశుపత్రాస్త్రంలాంటి సమాచార హక్కును అందించింది. దేశంలో 3 కోట్ల మంది చిన్న, సన్నకారు రైతులకు రూ. 72 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత మన్మోహన్ ప్రభుత్వానికే దక్కుతుంది. మన్మోహన్ ప్రభుత్వంలో దేశంలో జరిగిన మార్పులను గుర్తించిన ప్రజలు 2009లో మరోసారి యూపీఏ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు. 2009 మే 22న మన్మోహన్ సింగ్ రెండోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. పైకి మృదుస్వభావిలా కనిపించినా దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో అత్యంత కఠినంగా వ్యవహరించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు, ఉపాధి హామీ పథకం ప్రారంభం వంటి ఎన్నో కీలక పరిణామాలు ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే చోటుచేసుకున్నాయి. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం-అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు. భారతదేశం ప్రపంచ అణు మార్కెట్లోకి ప్రవేశించడానికి, ఇంధన సంక్షోభాన్ని అధిగమించడానికి ఈ ఒప్పందం దోహదపడింది. యూపీఏ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతిచ్చిన లెఫ్ట్ పార్టీలు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. మద్దతు ఉపసంహరించుకున్నాయి. అయినా మన్మోహన్ సింగ్ ఎక్కడా వెనక్కి తగ్గలేదు. అవసరమైతే ప్రధాని పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమయ్యారు.

# కానిస్టేబుల్ వేధింపులు

**మొదటిపేజీ తరువాయి...**

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27: కానిస్టేబుల్ వేధింపులు భరించలేక పరిశోధక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. ఈ ఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. ఉద్యోగం ఇప్పిస్తానని తండ్రి తీసుకున్న డబ్బు తిరిగివ్వాలని వేధించడంతో మనస్తాపానికి గురైన దీప్తి ఉరేసుకుని బలవన్మరణాని పాల్పడింది. ఈ కేసులో సంగీతరావు, అనిత, ఆమె తండ్రి సోమయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనిత భర్త అనిల్, సైదులు పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఘటన వివరాలిలా ఉన్నాయి. నాచారంలోని బాపూజీనగర్ సరస్వతీకాలనీకి చెందిన పులివర్తి దీప్తి(28) హబ్సిగూడలోని ఐఐసీటీ(ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ)లో ప్రాజెక్టు అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. దీప్తి తండ్రి సంగీతరావు ఐఐసీటీలో పనిచేసి పదవీ విరమణ పొందారు. సంగీతరావుకు డీజీపీ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బెల్లా అనిల్‌తో పరిచయముంది. సంగీతరావు.. అనిల్ భార్య అనితకు ఐఐసీటీలో ఉద్యోగం ఇప్పిస్తానని రెండేళ్ల క్రితం రూ. 15 లక్షలు తీసుకున్నాడు. ఈ ఏడాది సెప్టెంబరు వరకూ ఉద్యోగం ఇప్పించలేదు. దీంతో అనిల్ తన డబ్బు తిరిగివ్వాలని దీప్తిని అడిగేవాడు. డబ్బు తన తండ్రి తీసుకున్నాడని, ఆయన తమతో చాలా ఏళ్ల నుంచి కలిసి ఉండడం లేదని సమాధానం చెప్పింది. అనిల్ పట్టించుకోకుండా తన భార్యతో నాచారం ఠాణాలో ఫిర్యాదు చేయించాడు. దీప్తి, సంగీతరావు మీద ఛీటింగ్ కేసు నమోదైంది. అనిల్, అనిత న్యాయస్థానంలో సివిల్ దావా కూడా వేశారు. మనస్తాపానికి గురైన దీప్తి బుధవారం రాత్రి 10 గంటల సమయంలో చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లి వచ్చి చూసేసరికి అప్పటికే మరణించింది. ఫోన్ తనిఖీ చేస్తే.. సెల్ఫీ వీడియో ఉంది. నాచారం పోలీసులు అనిత, అనిల్, సోమయ్య, సైదులు మీద కేసు నమోదు చేశారు. 'నా మరణానికి అనిల్, ఆయన భార్య అనిత, ఆమె తండ్రి సోమయ్య కారణం. నాన్న డబ్బు తీసుకుంటే నామీద నకిలీకేసు నమోదు చేయించి జీవితాన్ని నాశనం చేశారు. ఈ కేసుల మీద పోరాడే స్థోమత లేదు. నా మరణంతోనైనా కుటుంబానికి న్యాయం జరుగుతుంది. నా చావుకు కారణమైన వాళ్లకు శిక్షపడాలి. నా మృతదేహాన్ని వైద్య పరిశోధనకు ఇచ్చేయండి' అని కన్నీరు పెట్టుకుంటూ సెల్ఫీ వీడియో చిత్రీకరించింది. దీప్తి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మన్మోహనుడికి శ్రద్ధాదంజలి

సికింద్రాబాద్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27: ప్రముఖ ఆర్థికవేత్త సమర్ధవంతమైన రాజకీయ నాయకుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో మృతి చెందడంతో బోయిన్పల్లి చౌరస్తా అంబెద్కర్ విగ్రహం వద్ద పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శుక్రవారం శ్రద్ధాంజలి ఘటించారు. కేంద్ర ఆర్థికశాఖ మంత్రిగా ఐదేళ్లు, పదేళ్లు ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టి ఎన్నో ఆర్థిక సంస్థరణలు అమలు చేశారని దేశాభివృద్ధికి కృషి చేసారని ప్రపంచంలో భారత ఖ్యాతిని ఇనుమడింపజేశారని అన్నారు. మన్మోహన్ సింగ్ అమలు చేసిన ఆర్థిక సంస్కరణ లకు ప్రపంచదేశాలు సైతం ప్రశంసించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## మన్మోహన్ సింగ్ భౌతికకాయానికి నివాళులర్పించిన సీఎం చంద్రబాబు

**మొదటిపేజీ తరువాయి...**

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27: ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులర్పించారు. సీఎం చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు కేశినేని చిన్ని, డాక్టర్ బైరెడ్డి శబరి కూడా మన్మోహన్ సింగ్‌కు నివాళులు అర్పించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. దేశానికి మన్మోహన్ సింగ్ అవిశ్రాంతంగా సేవలందించారని, ఆయన మరణం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. మన్మోహన్ తన సుదీర్ఘ ప్రస్థానంలో అనేక ఉన్నత పదవులు చేపట్టారని, ఆయా పదవులను సమర్థవంతంగా నిర్వర్తించారని కీర్తించా రు. దూరదృష్టితో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని చంద్రబాబు కొనియాడారు. ఉపాధి హామీ, ఆధార్, ఆర్టీఐ, విద్యా హక్కు చట్టం తీసుకువచ్చారని వెల్లడించారు.

## మన్మోహన్‌కు సోనియా, రాహుల్ నివాళి

**మొదటిపేజీ తరువాయి...**

రాబర్ట్ వాద్రా మాట్లాడుతూ మన్మోహన్ ఎల్లప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేసేవారని పేర్కొన్నారు. ఆర్థిక విషయాలపై ఆయనకు చాలా జ్ఞానం ఉందని అన్నారు. మన్మోహన్ సింగ్ యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా పని చేశారు. కాంగ్రెస్ పార్టీతో, గాంధీ కుటుంబంతో మన్మోహన్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. గురువారం రాత్రి ఆయన మరణవార్త తెలియడంతో కర్ణాటక లోని బెళగావిలో జరుగుతున్న సీడబ్ల్యూసీ సమావేశాలను అర్ధంతరంగా ముగించి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ వెంటనే ఢిల్లీకి బయలుదేరారు. ఢిల్లీలోనే ఉన్న సోనియా, ప్రియాంక ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. శనివారం ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించను న్నట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. దీనిపై అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మన్మోహన్ పార్థివ దేహాన్ని ఆయన నివాసంలో ఉంచారు. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

దానికి కారణం ఫైనాన్స్ మినిస్టర్ గా మన్మోహన్ సింగ్ తీసుకున్న నిర్ణయాలే. ఆ తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్లు వెనక్కి చూడలేదు. ఫోన్లను తయారీ చేసే కంపెనీలు చాలానే ఉన్నాయి. కానీ, ఆ ఫోన్ సామాన్యుడికి చేతికి చేరిందంటే మన్మోహన్ సింగ్ తీసుకున్న లిబరలైజేషన్ నిర్ణయమే. అంతకు ముందు ఎవరైనా ఫోన్ కనెక్షన్ పెట్టుకోవాలంటే పర్మిషన్ కోసం నెలలు తరబడి ఎదురుచూడాల్సిందే. ఒక్కోసారి అవి సంవత్సరాలు కూడా అయ్యేవి. సెలబ్రిటీ నుంచి సామాన్యుడి వరకు ఇవాళ అనుభవిస్తున్న విలాసాలు దేశానికి చేరడానికి ఆయనే కారణం. ఆర్థిక మంత్రిగా, ప్రధాని మంత్రిగా ఆయన తీసుకున్న ప్రతీ నిర్ణయం వెనక మారుమూల గ్రామంలో ఉండే ప్రజలకు ఆ ఫలితం దక్కే విధంగానే ఉండేది. ఇక్కడ కొన్ని విషయాలను మాత్రం ఖచ్చితంగా చెప్పుకోవాలి. ఆయనపై కొన్ని విమర్శలు ఉన్నాయి. మౌనమునిగా మారిపోయారని, సొంత నిర్ణయాలు తీసుకోలేదని కొందరు విమర్శిస్తూ ఉంటారు. కాకపోతే ఆయన మౌనమే ప్రత్యర్థులకు అంతుపట్టని సమాధానం. ఇంతకు ముందు చెప్పుకున్నట్టు ఆయన సమాధానం ఎప్పుడూ మాటల రూపంలో కాకుండా చేతల రూపంలోనే ఉంటుంది. ప్రభుత్వ సేవలు దేశంలోని ప్రతీ పౌరుడికి దక్కితే సరిపోదా? ఇంకా ఆయన నోరు విప్పి సమాధానం చెప్పాలా? ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్ నిర్ణయాలతో కంపెనీలు దేశానికి క్యూ కట్టాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయి. ప్రభుత్వం సాయం చేస్తుందని చూడకుండా ఎవరి కాళ్ల మీద వాళ్లు నిల్చొనే పరిస్థితిని తీసుకొచ్చారు మన్మోహన్ సింగ్. 2005లో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చి గ్రామాల్లో ఉండే వారికి ఉపాధి కల్పించారు. ప్రపంచంలోనే ఓ అద్భుతమైన పథకం ఇది. ఇలా ఆయన తన పనులు ద్వారా సమాధానం చెప్పుకుంటూ పోయినపుడు ఇంకా నోరు విప్పి సమాధానం చెప్పాల్సిన అవసరం ఏముంది? ఎందుకు సమాధానం చెప్పాలి? ఏమని సమాధానం చెప్పాలి? మౌనముని అయితే ఏంటీ? మాటల మాంత్రికుడు అయితే ఏంటీ? చివరికిగా దేశ ప్రజలకు మంచి చేయడమే కదా కావాల్సింది. మన్మోహన్ సింగ్ దేశ ప్రజలకు మంచి చేశారనే మాట దగ్గర కొంతమంది కొన్ని అనుమానాలు వ్యక్తం చేస్తారు. దాన్ని కూడా ఇప్పుడే క్లియర్ చేయాల్సిన అవసరం ఉంది. ప్రైవేటేజేషన్ అంటూ మన్మోహన్ సింగ్ తీసుకున్న నిర్ణయాల వలన దేశ సంపద ప్రైవేట్ వ్యక్తులు చేతుల్లోకి వెళ్లిపోతుందని వారి ప్రధాన విమర్శ. 140 కోట్ల మంది ప్రజలకు ఉపాధి కల్పించి దేశాన్ని ముందుకు నడిపించడం ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమయ్యే పని కాదు. దేశంలోకి ప్రైవేట్ కంపెనీలను స్వాగతించపోతే ఎంతమంది ఉద్యోగాలు దొరుకుతాయి? 1980లో వచ్చిన ఆకలి రాజ్యం సినిమా దేశంలోని నిరుద్యోగాన్ని కళ్లకు కట్టినట్టు చూపించింది. డిగ్రీ, పీజీ సర్టిఫికేట్లు దేనికి పనికి రాకుండా పోయేవి. చదువులు పూర్తి చేసుకున్న యువత.. సాపాటు ఎటూ లేదు పాటైనా పాడు బ్రదర్ అని పాటలు పాడుకునే వారు. 1980లో దేశ జనాభా 70 కోట్లు మాత్రమే. ఇవాళ 140 కోట్లు మంది అయ్యారు. మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణలు తీసుకొని రాకుంటే ఇవాళ్టి 140 కోట్లమంది పరిస్థితి ఎలా ఉండేది? వేల కొద్ది ప్రైవేట్ కంపెనీలు రావడం వలన కోట్ల మందికి ఉద్యోగాలు వస్తున్నాయి. ఆ కంపెనీలు చుట్టూ టీ స్టార్, జ్యూస్ సెంటర్ అని ఇలా చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకుని మరికొంతమంది ఎవరి కాళ్ల మీద వాళ్లు నిలబడుతున్నారు. నిజమే ప్రైవేటైజేషన్ వలన ప్రైవేట్ వ్యక్తులు లాభ పడతారనే విమర్శలో కొంత నిజం ఉండొచ్చు. అయితే.. ఐదారు కోట్ల మంది జనాభా ఉండే దేశంలో ప్రభుత్వం అన్ని రకాలుగా పౌరసేవలను అందించగలదు. కానీ, భారత్ లాంటి 140 కోట్లు మంది ఉండే దేశంలో మాత్రం ప్రైవేట్ కంపెనీలు రావడంతోనే అందరికీ పని దొరకుతుంది. ఇక్కడ మరో విషయాన్ని కూడా గుర్తు చేసుకోవాలి. 2008లో ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంధ్యం వచ్చింది. కానీ, ఆ మాంధ్యానికి భారత్ మాత్రం చలించలేదు. ఎందుకుంటే 1991 తర్వాత మన్మోహన్ సింగ్ తీసుకున్న ఆర్థిక సంస్కరణలే దానికి కారణం. ఒకవేళ ఆయన ఆ నిర్ణయాలు తీసుకొని ఉండకపోతే 2008 నాటికి ప్రజలకు ఉపాధి అవకాశాలు లేక, ద్రవ్యోల్బణం పెరిగి ఎన్నో ఆకలి చావులు చూసి ఉండే వాళ్లం. ఈ ప్రపంచాన్ని ఎవరు కాపాడుతారు అనే సమయంలో కూడా దేశ జీడీపీ 10.8శాతం నమోదు చేసిన ఘనత మన్మోహన్ సింగ్ కే దక్కుతుంది. ప్రధానిగా మన్మోహన్ సింగ్ హయంలోనే దేశ ఆర్థిక రంగం కొత్త పుంతలు తొక్కింది. ఆయన గతంలో ఆర్థిక మంత్రిగా అనుసరించిన, తర్వాత ప్రధానిగా ఉన్నప్పుడు చేపట్టిన చర్యలతో? 2007 నాటికి భారత్ అత్యధిక జీడీపీ వృద్ధి రేటు 9 శాతాన్ని సాధించింది. ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ హయాంలో.. ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) చట్టం 2005 ను అమల్లోకి తీసుకువచ్చారు. ఈ చట్టం ప్రత్యేక ఆర్థిక మండలాల రూల్స్ 2006 నుంచి అమలు ప్రారంభం కాగా.. దేశంలోకి పెట్టుబడులను ఆకర్షించడంలో కీలకంగా పనిచేసింది. పెట్టుబడిదారులకు ప్రభుత్వం తరఫున వసతుల కల్పన, ఇతర ప్రయోజనాలు అందించేలా రూపొందించిన ఈ చట్టం కారణంగా.. అనేక మంది దేశంలోని సెజ్ లలో పరిశ్రమల్ని నెలకొల్పారు. దీంతో..లక్షలాది ఉద్యోగాలతో పాటుగా వేలాది కోట్ల పన్నులు ప్రభుత్వాలకు సమకూరాయి. పరిశ్రమ వర్గాలు ఆ మేరకు ప్రయోజనాల్ని పొందారు. దేశంలోని పేద, వెనుకబడిన వర్గాల వారికి ఆర్థిక చేయూత అందించే ఉద్దేశ్యంతో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం రూపొందించిన అద్భుత కార్యక్రమం జాతీయ గ్రామీణ ఉపాధీ హామి పథకం. దీని ద్వారా ఇప్పటికీ..కోట్ల మంది పేదలు ఉపాధికి ఇబ్బంది లేకుండా జీవనాన్ని సాగిస్తున్నారు. 2005లో ఈ చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఔఖీఇఉం ద్వారా ఏడాదిలో కనీసం 100 రోజుల ఖచ్చితమైన వేతన ఉపాధిని అందించడం ద్వారా గ్రామీణ కుటుంబాలకు ఆదాయ భద్రతను అందించగలుగుతుంది. స్టాటిస్టిక్స్ కమిషన్ ఏర్పాటు చేసిన రియల్ సెక్టార్ స్టాటిస్టిక్స్ కమిటీ నివేదిక ప్రకారం.. 2006-2007లో ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో భారత్ 10.08% వృద్ధి రేటును సాధించింది. 1991లో ఆర్థిక వ్యవస్థ సరళీకరణ తర్వాత భారత్ నమోదు చేసిన అత్యధిక జీడీపీ గా ఆర్థిక నిపుణులు చెబుతారు. అంతకు క్రితం 1988-1989లో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు 10.2% గా నమోదైంది. ఆ రికార్డును అధిగమించి.. 10.08% సాధించింది.

తెలంగాణకు చెందిన ప్రఖ్యాత మిమిక్రీ కళాకారుడు. వరంగల్ పట్టణం లోని మట్టెవాడలో శ్రీహరి, శ్రీలక్ష్మి దంపతులకు 1932 డిసెంబరు 28న జన్మించారు. వీరికి ధ్వన్యనుకరణ సామ్రాట్ అనే బిరుదు కూడా ఉంది. మొదట్లో చిలకమర్తి లక్ష్మీనరసింహం రాసిన ప్రహసనాల్లో నటించి తన ప్రతిభను చాటుకున్నా అప్పటి ప్రముఖ నటులు చిత్తూరు నాగయ్య, వేమూరు గగ్గయ్య, మాధవపెద్ది వెంకట్రామయ్య తదితరుల సినిమాల ప్రభావంతో మిమిక్రీ కళపై మొగ్గు చూపాడు. 1947 నుంచి ఈయన మిమిక్రీ ప్రదర్శనలు గజారోహణం, పౌరసన్మానం జరిగాయి. ఆయన స్వయంగా నేరెళ్ళ వేణుమాధవ్ సాంస్కృతిక సంస్థను స్థాపించి ప్రతి యేటా ఒక కళాకారుడిని సన్మానించాడు. హనుమకొండలో ఆయన పేరు మీదుగా డా. నేరెళ్ళ వేణుమాధవ్ కళాప్రాంగణం నిర్మించారు. పద్మశ్రీ నేరెళ్ల వేణుమాధవ్ 2018, జూన్ 19వ తేదీ మంగళవారం నాడు తన 85వ యేట కన్నుమూశారు. కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన వరంగల్‌లోని స్వగృహంలో ఉదయం తుదిశ్వాస విడిచారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ మృతికి ఎమ్మెల్యే నివాళులు



**పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27:** దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి దేశ ఆర్థిక వృద్ధి రేటును పరుగులు పెట్టించిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలుపుతూ ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో ఎమ్మెల్యే, మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక శాస్త్రవేత్తగా తన జీవితాన్ని ప్రారంభించిన మన్మోహన్ సింగ్ అంచలంచెలుగా ఎదుగుతూ దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు పనిచేసి భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపారని అన్నారు. తెలుగు జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ పివి. నరసింహారావు ప్రధానిగా మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా దేశ ఆర్థిక చరిత్రని మలుపు తిప్పే ఎన్నో సంస్కరణాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో దేశంలోని బంగారు సంపదను ఇతర దేశాలకు తాకట్టు పెట్టారని, ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ బాధ్యతలు చేపట్టాక పీవీ నరసింహారావు సారధ్యంలో తిరిగి వాటిని దేశానికి తీసుకువచ్చి భారతదేశాన్ని ఆర్థికంగా పటిష్టపరిచారని విజయరమణ రావు పేర్కొన్నారు. ఆయన మరణం దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని చెప్పారు. మన్మోహన్ సింగ్ గారి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతున్ని కోరారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, అబ్బయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లొంగిపోయిన మావోయిస్టు కుటుంబాలకు అండగా ఉంటాం : జిల్లా ఎస్పీ



**ములుగు, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27:** టీజీపీ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న "పోరు కన్నా ఊరు మిన్న- మన ఊరికి తిరిగి రండి" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ జిల్లాలోని పలువురి మావోయిస్టు నాయకుల కుటుంబాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన మావోయిస్టు నేతలు బడే చొక్కారావు అలియాస్ దామోదర్ తోపాటు గోవిందరావుపేట మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ కుటుంబ సభ్యులను కలిసి వారి కుటుంబ స్థితిగతులను తెలుసుకొని నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ%ొ% మావోయిస్టు లు వనం వీడి జనంలోకి రావాలని, మావోయిస్టుల్లో చాలా మందికి ఆరోగ్య సమస్యలు ఉన్నందువల్ల, ప్రస్తుతం మావోయిస్టు ఉద్యమం చివరి స్థాయికి చేరిందని అన్నారు. మావోయిస్టు నేతలు ఉద్యమాన్ని వదిలి జనజీవన స్రవంతిలో కలవాలని, లొంగిపోయిన మావోయిస్టు కుటుంబాలకు పోలీసులు అండగా ఉంటారని, లొంగిపోయిన వారికి పునరావాసం కింద రూ. 20 లక్షల రివార్డుతో పాటు నివాసానికి ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. మావోయిస్టులుగా ఉన్న వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పోలీసుల ఎదుట లొంగిపోయేల సహకరించాలన్నారు. స్వచ్ఛందంగా లొంగిపోయిన మావోయిస్టుకు అండగా ఉంటామన్నారు.

# పటాన్ చెరు లో మన్మోహన్ సింగ్ కు నివాళులు

**సంగారెడ్డి యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27:** పటాన్ చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ, స్థానిక కౌన్సిలర్ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని డాక్టర్ మనోహన్ సింగ్ కు ఘన నివాళులు అర్పించారు . బీరంగూడ శివాలయం ఎక్స్ రోడ్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా హాజరై మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిందని, దేశ అభివృద్ధిలో ఆయన తీసుకున్న ఆర్థిక సంస్కరణల వల్ల దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందిందన్నారు. మన్మోహన్ సింగ్ పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టారని అన్నారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి, దేశానికి తీరని లోటు అని తెలిపారు.

# దీప్తి మృతికి నిరసనగా దళిత సంఘాల అందోళన

**మేడ్చల్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27:** మొన్న దీప్తి ఆత్మహత్యకు కారణం పోలీసులే అని నాచారం దళిత ఐక్య సంఘల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశాయి. నాచారం పోలీసులు డౌన్ డౌన్ అంటు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ దీప్తి ఆత్మహత్య చేసుకుంది అంటే పోలీసుల ఒత్తిడే కారణం అని అన్నారు. దీప్తి కి సంబంధం లేకపోయినా, దీప్తి ద్వార డబ్బులు వసూలు చేయొచ్చు అని ఆమె పై కేసు పిట్టి తరచూ పోలీస్ స్టేషన్ కి పిలిచి ఇబ్బంది పెట్టేవారు. దీప్తి ఐఐసీటీ లో జాబ్ చేస్తుంది అని తెలిసి అక్కడికి కూడా అనిల్ అనే వ్యక్తి వెళ్లి ఇబ్బంది పెట్టడాన్ని సేహించలేక ఆత్మహత్య చేసుకుంది అన్నారు. బుదవారం రాత్రి ఆమె సెల్ఫ్ వీడియో తీసుకొని ఆత్మహత్య చేసుకున్న సంగతి వీడియో లో దీప్తి వెల్లడించింది . దీప్తి కుటుంబానికి న్యాయం జేరిగెంత వరకు ఊరుకోము అని తెలిపారు. దీప్తి కుటుంబానికి రెండు కోట్లు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ డిమాండ్ చేశారు...

# ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**రామడుగు, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27:** రామడుగు మండలం వెలిచాల (గుడ్డేలుగులపల్లి) గ్రామానికి చెందిన బటూరి పరంధరాములు ఇటీవల క్యాన్సర్ వ్యాధితో మరణించారని తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# 2025 క్యాలండర్ ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**రామడుగు, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27:** కరీంనగర్ జిల్లా రేకుర్తి లో గల హనుమాన్ మార్బుల్స్ గ్రానైట్స్ వారి 2025 నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను శుక్రవారం చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్ దేశరాజ్ పల్లె మాజీ సర్పంచ్ కోల రమేష్ కాంగ్రెస్ పార్టీ మండలం మాజీ అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి ముదిరాజ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ మామిడి కుమార్ గుర్రం శ్రీకాంత్ అసిఫ్ గ్రానైట్ మార్బుల్స్ యాజమాని బూత్కూరు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

నమోదు శుక్రవారం పూర్తి అయినట్లు జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఐ.జే.యూ అనుబంధ తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ల (టియుడబ్ల్యూజె యు) సమావేశం సెంటినరీ కాలనీలోనీ సాయిరాం గార్డెన్ లో శుక్రవారం జరిగింది. రామగిరి మండలం పాత్రికేయుల సమావేశంలో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. ఇకనుండి జర్నలిస్టుల సమస్యలపై ఐక్యంగా పోరాడాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో బుర్ర తిరుపతి గౌడ్, పీవీ రావు, పొన్నం శ్రీనివాస్ గౌడ్, పెరవేన రవీందర్ యాదవ్, నల్లూరీ లింగయ్య, జ్యోతుల ప్రవీణ్, ఊట్ల తిరుపతి రెడ్డి, చిందం రమేష్, కాపర్తి వెంకటేష్, నంసాని సందీప్ యాదవ్, చింతం కిరణ్ కుమార్, సూత్రం శ్రీధర్, చిలుక సురేష్, పోలు మధుకర్, బర్ల వెంకటేష్, కాపార్తి అభిలాష్, ఏకు రవీంద్ర, దాసరి భరత్, సిద్ధం ప్రదీప్, మల్యాల రమేష్ పాల్గొన్నారు.

# ఆర్థికమంత్రిగా, ప్రధానిగా మన్మోహన్ సింగ్ చేసిన సేవలను ఈ దేశం ఎన్నటికీ మర్చిపోదు

**-దేశం ఒక గొప్ప ఆర్థిక నిపుణుడిని కోల్పోయింది**

**-మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం ప్రకటించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**మంథని, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27:** కేంద్ర ఆర్థికమంత్రిగా,భారత ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ చేసిన సేవలను ఈ దేశం ఎన్నటికీ మర్చిపోదని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ మృతి పట్ల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం తన ప్రగాఢ సానుభూతి తెలిపి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అప్పటి ప్రధాని పి.వి సారథ్యంలో ఆర్థిక మంత్రిగా దేశానికి ఒక కొత్త దిశ వైపు నడిపించిన గొప్ప ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ అని అన్నారు . ప్రపంచీకరణతో భారత్ ను తిరుగులేని శక్తిగా మార్చిన ఘనత ఆయనదని, ప్రధానిగా పదేళ్ల పాటు ఆయన తీసుకొచ్చిన సంక్షేమ కార్యక్రమాలు పేదల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచాయన్నారు. దేశ వ్యాప్తంగా రైతు రుణమాఫీ చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని కొనియాడారు. సహనశీలిగా, వివాదరహితుడిగా, నిత్యం చిరునవ్వుతో కనిపించేవాడు. డా. మన్మోహన్ సింగ్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిల్చిపోతారన్నారు. దేశం ఒక గొప్ప ఆర్థిక నిపుణుడిని కోల్పోయిందని వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేస్తున్నానని అన్నారు.

# ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**-చిక్సిత కోసం 2 లక్షల 50 వేల ఎల్ఓసి అందజేత**



**మంథని, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27:** మంథని పట్టణములోని శ్రీపాద కాలనీ కి చెందిన శీలం రాజ్ కుమార్ అనారోగ్య కారణాలతో వైద్య చికిత్సకు సంబంధించి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు సహాయం కొరకు తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త వీరికి 2 లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శుక్రవారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసి పత్రాలను అందజేశారు.



**న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తుది శ్వాస విడిచారు. అనారోగ్యానికి గురైన మన్మోహన్ సింగ్ ను కుటుంబ సభ్యులు ఢిల్లీ ఎయిమ్స్ కు తరలించగా, చికిత్స పొందుతూ ఆయన కన్నుమూశారు. అయితే ఆర్థికవేత్తగా ప్రత్యేక గుర్తింపు పొంది, ప్రధానమంత్రిగా దేశానికి విశిష్ట సేవలు అందించిన మన్మోహన్ జీవితంలో ఎన్నో చెరగని పేజీలు ఉన్నాయి.పంజాబ్ ప్రావిన్స్ లో సెప్టెంబర్ 26, 1932న మన్మోహన్ సింగ్ జన్మించారు. ప్రస్తుతం మన్మోహన్ సింగ్ జన్మించిన ప్రాంతం పాకిస్థాన్లో ఉండడం గమనార్హం. దేశ విభజన తర్వాత కుటుంబంతో సహా మన్మోహన్ కుటుంబం భారతదేశానికి వలస వచ్చింది. మన్మోహన్ సింగ్ బాల్యంలోనే తన తల్లిని కోల్పోయారు. మన్మోహన్ సింగ్ ఆలనాపాలనా ఆయన అమ్మమ్మ చూసుకొనేవారట.మన్మోహన్ సింగ్ బాల్యంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారని చెప్పవచ్చు. కనీసం కరెంట్ కూడా లేని గ్రామంలో, దీపం వెలుగులోనే చదువుకునే వారట. మన్మోహన్ సింగ్ అమృత్సర్లోని హిందూ కళాశాలలో చదివారు. ఆ తర్వాత పంజాబ్ యూనివర్సిటీ నుండి బ్యాచిలర్స్, మాస్టర్స్ పొందారు. అంతేకాదు కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం నుండి తన ఎకనామిక్స్ ట్రిపోస్ చేసి, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుండి ఆఖ్రఫ్తిశ్రీ చదివారు.మన్మోహన్ 1966 నుండి 1969 వరకు యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ కోసం పనిచేశారు. లలిత్ నారాయణ్ మిశ్రా సహకారంతో విదేశీ వాణిజ్య మంత్రిత్వ శాఖకు సలహాదారుగా కూడా పనిచేశారు. 1972లో మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిత్వ శాఖలో ముఖ్య సలహాదారుగా, 1976లో ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు.1982లో మన్మోహన్ సింగ్ ఆర్‌బీఐ గవర్నర్‌గా కూడా నియమితులయ్యారు. 1985 నుండి 1987 వరకు భారత ప్రణాళికా సంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా ఉన్నారు. ఆసమయంలో 1987లో సింగ్‌కు పద్మవిభూషణ్ అవార్డు ఆయనకు వరించింది. 1991లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్‌గా నియమితులయ్యారు. తర్వాత 1991 జూన్‌లో పీవీ నరసింహారావు మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా నియమితులయ్యారు.మన్మోహన్ సింగ్ 1991లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. మరలా 1995, 2001, 2007 మరియు 2013లో తిరిగి రాజ్యసభకు ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పాలనలో మన్మోహన్ సింగ్ మే 22, 2004న భారతదేశ 14వ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. రెండు దఫాలుగా పదేళ్లు ప్రధానమంత్రిగా మన్మోహన్ దేశానికి సేవలు అందించారు. 2002లో ఆయనకు అత్యుత్తమ పార్లమెంటరీ అవార్డును కూడా మన్మోహన్ అందుకున్నారు. అంతేకాదు మన్మోహన్ సింగ్ 'ప్రపంచంలోని టాప్ 100 ప్రభావవంతమైన వ్యక్తులలో ఒకరిగా తన ముద్రను వేసుకున్నారు.దేశ విభజన సమయంలో, అతను ఉన్నత పాఠశాలలో ఉన్నప్పుడు, తన తండ్రితో కలిసి పాకిస్తాన్‌ను విడిచిపెట్టి భారతదేశానికి రావాల్సి వచ్చింది.భారత ప్రధానిగా ఉన్నప్పుడు, అతను ఒకసారి పాకిస్తాన్ వెళ్లాలని అనుకున్నారని రాజీవ్ శుక్లా తెలిపారు. తాను పెరిగిన గ్రామాన్ని చూడాలనిపించింది. అతను ప్రాథమిక విద్యను అభ్యసించిన పాఠశాలను చూడాలనుకున్నాడు. ఒకసారి నేను ఆయనతో కలిసి ప్రధాని హౌస్‌లో సంభాషణ సమయంలో అతను పాకిస్తాన్ వెళ్లాలని కోరిక ఉందని మన్మోహన్ చెప్పారని రాజీవ్ శుక్లా తెలిపారు. మీ పూర్వీకుల ఇంటిని చూడాలనుకుంటున్నారా అని రాజీవ్ శుక్లా అడిగినప్పుడు, మన్మోహన్ సింగ్ బదులిచ్చారు, తన ఇల్లు చాలా కాలం క్రితం పూర్తయింది. తాను 4వ తరగతి వరకు చదివిన పాఠశాలను చూడాలని ఉందని చెప్పారన్నారు. అయితే, అతను తన ప్రాథమిక విద్యను అభ్యసించిన పాఠశాలను వెళ్లిపోయింది. కానీ నేటికీ గాహ్ గ్రామ ప్రజలు ఆయనను గుర్తుంచుకుంటారు.ఐక్యరాజ్యసమితిలో వాణిజ్య వ్యవహారాల అధికారి: 1966 నుంచి1969 వరకు ఐక్యరాజ్యసమితిలో వాణిజ్య వ్యవహారాల అధికారిగా పనిచేశారు. 1969 నుంచి 1971 మధ్య ఢిల్లీ వర్సిటీ, అంతర్జాతీయ వాణిజ్యంలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. 1972-76 ఆర్థికశాఖలో ముఖ్య ఆర్థిక సలహాదారుగా ఉన్నారు. 1976 నుంచి 1980 వరకు రిజర్వు బ్యాంకు డైరెక్టర్‌గా పనిచేశారు. ఐడీబీఐ డైరెక్టర్, ఆసియా అభివృద్ధి బ్యాంకు భారత్ విభాగం గవర్నర్, ఐబీఆర్‌డీ భారత విభాగం గవర్నర్‌గా మన్మోహన్ సేవలందించారు. 1982-85 మధ్య ఆర్బీఐ గవర్నర్‌గా పనిచేశారు మన్మోహన్ సింగ్. 1985-87 మధ్య కాలంలో ప్రణాళికా సంఘం అధిపతిగా పనిచేశారు మన్మోహన్ సింగ్.**తొలిసారి రాజ్యసభలో అడుగు:** అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు మన్మోహన్ సింగ్. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు మన్మోహన్ సింగ్. 1998 నుంచి 2004 వరకు రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు. ఐదుసార్లు అసోం నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు మన్మోహన్ సింగ్.13వ భారత ప్రధానిగా బాధ్యతలు: 2004లో సార్వత్రిక ఎన్నికల్లో యూపీఏ కూటమి గెలిచాక 13వ భారత ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు మన్మోహన్ సింగ్. 2004 నుంచి 2014 వరకు రెండుసార్లు దేశ ప్రధానిగా పనిచేశారు. పదేళ్ల పాటు సుదీర్ఘకాలం ప్రధానమంత్రిగా పనిచేసి దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాదులు వేశారు . ప్రధానిగా రోజుకు 18 గంటలు పనిచేశారు మన్మోహన్ సింగ్. పార్లమెంటు సభ్యుడిగా దాదాపు 33 ఏళ్ల పాటు కొనసాగారు. ఆరోగ్యం సహకరించని పరిస్థితుల్లోనూ కీలక సమయాల్లో ఓపిగ్గా సభకు వచ్చి అందరిలోనూ స్ఫూర్తి నింపారు మన్మోహన్ సింగ్. **పద్మ విభూషణ్ అవార్డు:** 1987లో మన్మోహన్ సింగ్ పద్మ విభూషణ్ అవార్డు అందుకున్నారు. 2017లో ఇందిరాగాంధీ శాంతి బహుమతి, 1993, 94లో ఉత్తమ ఆర్థిక మంత్రిగా యూరో మనీ అవార్డు అందుకున్నారు. 2010లో మన్మోహన్ సింగ్‌ను వరల్డ్ స్టేట్స్ మెన్ అవార్డు వరించింది. ఫోర్బ్స్ అత్యంత శక్తివంతుల జాబితాలోనూ మన్మోహన్‌కు చోటు దక్కింది.మన్మోహన్ సింగ్ మృతితో ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలన్నీ రద్దు చేసింది కేంద్రం. ప్రభుత్వ లాంఛనాలతో మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు జరగనున్నాయి.



**కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27:** కమాన్ పూర్ మండల కేంద్రంలో ఈనెల 30న పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తాసిల్దార్ వాసంతి ఒక ప్రకటన తెలియజేశారు. గ్రామంలో రెండు గ్లాసుల పద్ధతి, దేవాలయ ప్రవేశ లపై ఈ పోరా హక్కుల దినోత్సవ కార్యక్రమంలో చర్చించడం జరుగుతుందని తెలియజేశారు. రెవెన్యూ శాఖ , పోలీసు శాఖ , పంచాయతీరాజ్ , మరియు అంబేద్కర్ సంఘపు నాయకులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## తండ్రి బాకీ కోసం కూతురు ఆత్మహత్య

**మేడ్చల్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27:** తండ్రి తీసుకున్న డబ్బులకు పోలీసులు తనను వేధిస్తున్నారని పీహెచ్డీ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. తండ్రితో చాలా ఏళ్ల నుంచి కలిసి ఉండకపోయినా.. డబ్బుల కోసం తననే వేధిస్తున్నారని దీప్తి సెల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన హైదరాబాద్లోని - నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో నాచారం సరస్వతి నగర్ కాలనీలో జరిగింది. చెందిన పులివర్తి సంగీత్ రావు కుమార్తె దీప్తి (29) ఐఐసీటీలో పీహెచ్డీ చేస్తోంది. వీరి ఇంటి ఎదురుగా ఉండే కానిస్టేబుల్ అనిల్.. తన భార్యకు ఐఐసీటీలో ఉద్యోగం ఇప్పిస్తానని సంగీత్ రావు 2022లో రూ.15 లక్షలు తీసుకొని మోసం చేశాడని నాచారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదయింది. దీంతో అనిల్ కి రూ.8 లక్షలు తిరిగి ఇచ్చినట్లు దీప్తి కుటుంబ సభ్యులు తెలిపినప్పటికీ డబ్బుల కోసం తన కూతురు దీప్తిని పోలీస్ స్టేషన్కు పిలిపించి తప్పుడు కేసులు పెట్టారని సంగీత్ రావు ఆరోపించాడు. కేసు విత్ డ్రా చేసుకోవాలంటే రూ.35 లక్షలివ్వాలని అనిల్ మామ సోమయ్య, భార్య అనిత, అనిత సోదరుడు సైదులు దీప్తిని డిమాండ్ చేసారు. ఈ వ్యవహారంతో తనకు సంబంధం లేదని.. డబ్బు తన తండ్రి తీసుకున్నాడని, ఆయన తమతో చాలా ఏళ్ల నుంచి కలిసి ఉండడం లేదని సమాధానం చెప్పింది. అయినా ఆమె ఎంత చెప్పినా వినకుండా కేసులు పెట్టి పలుమార్లు పోలీస్ స్టేషన్కు పిలిచి బెదిరించాడు అనిల్. దీంతో మనోవేదనకు గురై ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది దీప్తి. తాను ఇంత కఠిన నిర్ణయం తీసుకోవటానికి పోలీసులు వేధింపులే కారణమని ఆరోపిస్తూ మొబైల్లో వీడియో రికార్డ్ చేసుకొని ఆత్మహత్య చేసుకుంది.

# మాజీ ప్రధానికి ఘన నివాళి



**వెల్దుర్తి/నర్సాపూర్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్, 27 :** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలు మూల సుహాసిని రెడ్డిఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారత దేశానికి తీరని లోటు అన్నారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి పాటిస్తున్నామని వారు తెలిపారు.దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావని అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలి అన్నారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్.దేశ వ్యాప్తంగా రైతు రుణమాఫీ చేసిన ఘనత ఆయనదని. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారనిసహనశీలిగా, వివాదరహితుడిగా, నిత్యం చిరునవ్వుతో కనిపించేవాడు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిల్చిపోతారు. దేశం ఒక గొప్ప ఆర్థిక నిపుణుడిని కోల్పోయిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ మాజీ ఎంపీపీలు జ్యోతి సురేష్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్, రుస్తుంపేట్ మాజీ ఎంపిటిసి అశోక్,నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, నర్సాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చర్ల సందీప్,నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నర్సాపూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మాత్, దాడిగా నరేష్,భీమ్, సతీష్,ముక్తా భాయ్, సుధీర్ కుమార్ గౌడ్,ఆంజనేయులు, అరుణ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ మరణం తీరని లోటు



**వెల్దుర్తి/నర్సాపూర్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్, 27 :** మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని ఆటో స్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీలోని ఏయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణించడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మౌనం పాటించి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ 13వ ప్రధానిగా మన్మోహన్ సింగ్ 10 సంవత్సరాలు భారతదేశానికి ప్రధానమంత్రిగా వ్యవహరించారు ఆర్థిక అభివృద్ధి రేటుతో అభివృద్ధి చెందిన కాలానికి అధ్యక్షతన వహించారు ఆయన 26 సెప్టెంబర్ 1932లో జన్మించారు అస్సాం రాజసభ్యుడిగా పని చేశారు మన్మోహన్ సింగ్ భారత దేశ మాజీ ప్రధానిగా భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడైన మన్మోహన్ సింగ్ 2004 మే 22న ప్రధానమంత్రి బాధ్యతలను స్వీకరించారు రాజకీయపరంగా అన్ని అర్హతలు ఉన్న నాయకుడు ఆయన 1991 సంవత్సరంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించిన ఆర్థిక సంస్కరణల వలన భారత దేశ చరిత్రలో ముక్యూ డుగా భావించబడ్డాడు ఆయన దేశ ప్రధానిగా 2004 నుండి 2014 వరకు భారత దేశ ప్రధానిగా దేశ పరిపాలనను ఎంతో అభివృద్ధి పరచారని వారు అన్నారు కాంగ్రెస్ పార్టీ మహా నాయకుడిగా పార్టీ ఆయన మరణం భారతదేశానికి తీరని లోటని ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఆర్థిక విధాన విషయంలో విత్రృత విజయాలను సంధించుకుంటూ భారతదేశం మార్కెట్లో అభివృద్ధిని కొనసాగించడం ప్రారంభించారు ఆర్థిక మంత్రి చినంబరం తో కలిసి భారత ఆర్థిక8-9 శాతం ఆర్థిక అభివృద్ధి రేటుతో అభివృద్ధి చెందిన కాలానికి అధ్యక్షతన వహించడమే కాకుండా భారత దేశ ఆర్థిక విషయంలో ఆయన ఎంతో శ్రద్ధ చూపి ఆర్థిక వ్యవస్థలో మార్పులను తీసుకొచ్చిన ఏకైక వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఏ అని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు నాల చెరువు శేఖ గౌడ్ నాలా చెరువు దుర్గా గౌడ్ నాలా చెరువు అంజాగౌడ్ వెల్దుర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆవుసుల మల్లేష్ చారి కొత్త ముక్తా బాయ్ ముసలయ్య లొల్ల శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనవి

### -చైర్మన్ మీలా మహదేవ్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్

**సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్, 27 :** భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశానికి బ్యాంకింగ్ రంగానికి చేసిన సేవలు మరువలేమని సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేషుడు అన్నారు. శుక్రవారం సుధా బ్యాంక్ ఆవరణలో ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ప్రపంచ ఆర్థిక శాస్త్రవేత్తల్లో అగ్రగన్యుడు ఆర్బీఐ మాజీ గవర్నర్ భారత ఆర్థిక మంత్రి గా, భారతదేశానికి ఒక దశాబ్దం ప్రధానమంత్రిగా ,ఈ దేశానికి వారు చేసిన ఘనమైన సేవలు స్మరించుకున్నారు. ప్రధానమంత్రిగా ఆర్థిక మంత్రిగా ఆర్థిక రంగంలో అమలు చేసిన సరళీకృత విధానాలు ఇంకా ప్రస్తుతం విస్తృతంగా అమల్లో ఉన్న ఆధార్ కార్డు సమాచార హక్కు చట్టం మొదలైనవి ఎన్నో కొత్త విధానాలు



ప్రవేశపెట్టి ప్రపంచ పటంలో భారతదేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టాయని గుర్తు చేసుకున్నారు. డైరెక్టర్స్ భువనగిరి భాస్కర్, కక్కిరేణి చంద్రశేఖర్, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు. అనంతరం స్వర్గీయ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు రవీందర్ రెడ్డి ,మాధవి ,సైదులు ఇంకా బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

# దేశం విశిష్ట వ్యక్తిని కోల్పోయింది: మంత్రి పొంగులేటి

**ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాయలంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డితో కలిసి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాళులు అర్పించారు. మన్మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వివిధ హోదాల్లో దేశానికి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. మంత్రి మాట్లాడుతూ దేశం ఓ విశిష్ట వ్యక్తిని కోల్పోయింది. మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26వ తేదీన పంజాబ్ లో జన్మించగా, అనారోగ్యంతో బాధపడుతూ 2024 డిసెంబర్ 26వ తేదీన మృతి చెందారు. 2004 - 2014వరకు మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా పనిచేశారు. 1991 అక్టోబర్ నుంచి 2019 జూన్ వరకు అస్సాం నుంచి రాజ్యసభ సభ్యునిగా, 2019 ఆగస్టు నుంచి 2024 ఏప్రిల్ వరకు రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యునిగా పనిచేశారని అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర వహించారు. దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఆర్థిక వేత్తగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, ఆర్థిక మంత్రిగా దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలకు దిశానిర్దేశం చేశారు. ఆయన రాజకీయ జీవితం, వినయంతో కూడిన నడవడిక ఎప్పటికీ గుర్తుండిపోతాయి. నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష



ప్రత్యేక తెలంగాణ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయంలోనే నెరవేరింది. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ ప్రకటన చేశారు. 2008లో చారిత్రాత్మ కమైన భారతదేశం - అమెరికా పౌర అణు ఒప్పందం పై సంతకం చేశారు. దేశంలో పేదవాళ్ల ఆకలి తీర్చేందుకు 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చారు. అధికారులు గుట్టుగా ఉంచే సమాచారాన్ని సామాన్యులు సైతం పొందేందుకు సమాచార హక్కు చట్టాన్ని 2005లో తీసుకు వచ్చింది కూడా మన్మోహన్ సింగే. ప్రతి భారతీయ పౌరుడికి ప్రత్యేక గుర్తింపు సంఖ్యను అందించాలనే లక్ష్యంతో మన్మోహన్ సింగ్ హయంలో ఆధార్ పథకం ప్రారంభించారు. ఇప్పుడు అన్నింటికీ ఆధారం ఆధార్ కార్డే అయిందని అన్నారు.



# మోసాల్లో బ్యాంకింగ్

**ముంబై, డిసెంబర్ 27:** బ్యాంకింగ్ మోసాలను అరికట్టడానికి కేంద్రం, రిజర్వు బ్యాంక్ చేసిన ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. రిజర్వుబ్యాంక్ తాజాగా విడుదల చేసిన ఈ నివేదిక ఈ విషయాన్ని బట్టబయలు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో 18,461 బ్యాంకింగ్ మోసాలు జరిగాయని తెలిపింది. వీటి విలువ రూ.21,367 కోట్లని పేర్కొంది. క్రితం ఏడాది జరిగిన మోసాలతో పోలిస్తే భారీగా పెరగగా, అదే విలువ కూడా ఎనిమిది రెట్లు పెరిగిందని ఈ నివేదికలో వెల్లడించింది. బ్యాంకింగ్ రంగ పనితీరు, కమర్షియల్ బ్యాంకులతోపాటు కో-ఆపరేటివ్ బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఆర్థిక సేవల సంస్థల పనితీరు ఆధారంగా సెంట్రల్ బ్యాంక్ 'ట్రెండ్ అండ్ ప్రొగ్రెస్ ఆఫ్ బ్యాంకింగ్ ఇన్ ఇండియా 2023-24' పేరుతో ప్రత్యేక నివేదికను విడుదల చేసింది. ఏప్రిల్-సెప్టెంబర్ మధ్యకాలంలో 18,461 బ్యాంకింగ్ మోసా లు జరిగాయి. వీటి విలువ రూ.21,367 కోట్లు. క్రితం ఏడాది రూ. 2,623 కోట్ల విలువైన 14,480 బ్యాంకింగ్ మోసాలు జరిగాయి. బ్యాంకింగ్ మోసాలు ఆర్థిక వ్యవస్థకు, నిర్వహణ, వ్యాపార రిస్క్, ఆర్థిక స్థిరత్వ చిక్కులతో అనేక సవాళ్లను ఎదుర్కొవాల్సి ఉంటుందని తెలిపింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకింగ్ మోసాలు నమోదైంది. కానీ, విలువ పరంగా చూస్తే ప్రభుత్వరంగ బ్యాంకుల్లో కార్డ్, ఇంటర్నెట్ మోసాలు అధికంగా జరగడంతో వీటి విలువ అధికంగా ఉన్నది. అలాగే గతేడాది ప్రైవేట్, ప్రభుత్వరంగ బ్యాంకులపై రూ.86.1 కోట్ల మేర జరిమానా విధించారు. డిజిటల్ మోసాల్లో అనేక కేసులు కస్టమర్లపై సోషల్ ఇంజనీరింగ్ దాడుల ఫలితంగా ఉన్నప్పటికీ, అటువంటి మోసాలకు పాల్పడేందుకు మ్యూల్ బ్యాంక్ ఖాతాలను ఉపయోగించడం కూడా వేగంగా పెరుగుతున్నది. **పెరిగిన బ్యాంకుల లాభాలు:** బ్యాంకుల లాభాలు మరింత పెరిగాయి. వరుసగా ఆరో ఏడాది 2023-24లోనూ బ్యాంకుల నిరర్థక ఆస్తుల విలువ 13 ఏండ్ల కనిష్ఠ స్థాయి 2.7 శాతానికి పడిపోవడంతో లాభాలు అంతకంతకు పెరిగాయని ఆర్బీఐ వెల్లడించింది. ఆర్థిక మూలాలు ధృడంగా ఉండటంతోపాటు బ్యాంకుల పనితీరు మెరుగుపడటం ఇందుకు కారణమని విశ్లేషించింది. షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకుల నిరర్థక ఆస్తుల విలువ 32.8 శాతం ఎగబాకి రూ.3,49,6034 కోట్లకు చేరుకున్నాయి. మార్చి 2024 నాటికి దేశవ్యాప్తంగా 12 ప్రభుత్వరంగ బ్యాంకులు ఉండగా, 21 ప్రైవేట్ బ్యాంకులు, 45 విదేశీ బ్యాంకులు, 12 ఎస్ఎఫ్‌బీలు, ఆరు పీబీలు, 43 ఆర్ఆర్‌బీలు, రెండు ఎల్ఏబీలు ఉన్నాయి.

కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లింలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం ఇవ్వాలని జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొహమ్మద్ ఇస్మాయిల్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో మంత్రివర్గంలో ముస్లిమ్ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలి. అల్లూర్ లోని మసీదు ఈ ఖుబాలో జుమా ప్రసంగంలో ఖాజీ ముహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ మాట్లాడుతు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఏడాది ముగిసినప్పటికీ మంత్రివర్గంలో ముస్లిములకు ప్రాతినిధ్యం లేకపోవడం పట్ల జమాఅతె ఇస్లామీహింద్ వైస్ ప్రెసిడెంట్, టెమ్రీస్ కౌన్సిలర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే మంత్రివర్గ విస్తరణలో ముస్లిమ్ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. 2024-25 బడ్జెట్ లో ముస్లిములకు కేటాయించిన నిధుల్లో సగం నిధులనూ వెచ్చించలేదని ఆయన అన్నారు. గత పదేళ్లలో కేటాయించిన వక్ఫ్ భూములపై విచారణ జరిపి, వక్ఫ్ఆదాయాన్ని ముస్లిముల పురోభివృద్ధికోసం ఖర్చుచేయాలన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాటలో ఓ తల్లి చనిపోవడం దురదృష్టకరమన్నారు. సినీ హీరోలను గుడ్డిగా అభిమానించడం మానుకోవాలన్నారు. న్యూయిర్ వేడుకల్లో మద్యం, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని యువతరానికి పిలుపునిచ్చారు. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

# జీతం రూ. 13 వేలు.. 21.59 కోట్లు మోసం

ముంబై, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27: సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులు లంచాలు తీసుకుంటూ.. భారీ అవినీతి చేసి దొరికిపోతూ ఉంటారు. అయితే కొందరు ప్రభుత్వ ఉద్యోగులు కాకపోయినా.. ప్రభుత్వ కార్యాలయాల్లో కాంట్రాక్టు ఉద్యోగాలు చేస్తూనే భారీగా సంపాదించేవారు ఉంటారు. అందుకే చాలా కాంట్రాక్ట్ ఉద్యోగాలను లక్షలు పోసి కొనుగోలు చేసి దక్కించుకునేవారిని మనం చూస్తూనే ఉన్నాం. అయితే అలాంటి ఒక చిన్న కాంట్రాక్ట్ ఉద్యోగి.. ఏకంగా రూ.21 కోట్ల అవినీతి చేసి దొరికిపోయాడు. అయితే అతడి జీతం కేవలం రూ.13 వేలు కాగా.. అక్రమంగా కోట్లు కూడబెట్టాడు. పైగా సంపాదించిన అవినీతి సొమ్ముతో జల్సాలు చేయడమే కాకుండా.. తన లవర్‌కు కూడా కోట్లు ఖర్చు పెట్టి భారీగా బహుమతులు ఇచ్చాడు. సంపాదించేది వేలల్లో ఖర్చు పెట్టేది కోట్లల్లో అయ్యేసరికి.. అందరికీ అనుమానం వచ్చింది. అసలు అతడి సంగతేంటా అని ఆరా తీస్తే.. బాగోతం బయటపడింది. మహారాష్ట్రలో జరిగిన ఈ వ్యవహారం ఇప్పుడు తీవ్ర సంచలనం రేపుతోంది.మహారాష్ట్రలో ఛత్రపతి శంభాజీనగర్ జిల్లాలో ఓ కాంట్రాక్ట్ ఉద్యోగి అవినీతి బాగోతం బయటికి రావడంతో అంతా ముక్కున వేలేసుకుంటున్నారు. హర్ష్ కుమార్ క్షీరసాగర్ అనే వ్యక్తి.. డిపార్ట్‌మెంటల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా.. రూ.13 వేలకు చేరాడు. అయితే అక్కడ ఉన్న లొసుగులను పక్కాగా అర్థం చేసుకున్న హర్ష్ కుమార్ క్షీరసాగర్ తనకు తెలిసిన మరో వ్యక్తితో కలిసి అక్రమ దందా మొదలుపెట్టాడు. ఎవరికీ దొరక్కపోవడంతో.. ప్రభుత్వం నుంచి ఏకంగా రూ. 21.59 కోట్లు మోసం చేశారు. వీరిద్దరూ కలిసి ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా ఛత్రపతి శంభాజీనగర్‌లోని డిపార్ట్‌మెంటల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం నుంచి ఈ డబ్బును స్వాహా చేశారు.అయితే ఈ దొంగిలించిన సొమ్ముతో నిందితుల్లో ఒకరు తన ప్రియురాలి కోసం ఛత్రపతి శంభాజీ నగర్ ఎయిర్‌పోర్టుకు ఎదురుగా ఉండే అత్యంత లగ్జరీ అపార్ట్‌మెంట్లో 4 ఃఊఐ ఫ్లాట్‌ను కొనుగోలు చేశారు. అంతేకాకుండా బీఎండబ్ల్యూ కారు, బీఎండబ్ల్యూ బైక్ కొన్నారు. ఇక తన లవర్ కోసం నగరంలోని ఒక నగల వ్యాపారి నుంచి వజ్రాలు పొదిగిన గాజులను కూడా కొని గిఫ్ట్ కింద ఇచ్చేశాడు. ఇక ఈ అవినీతితో ప్రమేయం ఉన్న మరో మహిళా కాంట్రాక్ట్ ఉద్యోగి యశోదా శెట్టి భర్త బీకే జీవన్ రూ. 35 లక్షల విలువ చేసే ఒక ఎస్‌యూవీ కారును కూడా కొనుగోలు చేసినట్లు అధికారుల విచారణలో తేలింది. ప్రస్తుతం ప్రధాన నిందితుడు హర్ష్ కుమార్ క్షీరసాగర్ తన కారు తీసుకుని పరారీలో ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది.ప్రభుత్వ నిధుల కోసం ఇండియన్ బ్యాంక్‌లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ పేరుతో ఓపెన్ చేసిన అకౌంట్ నుంచి నిందితులు ఈ కుంభకోణానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. అయితే ఆ అకౌంట్ నుంచి డబ్బులు తీయాలంటే డిప్యూటీ స్పోర్ట్స్ డైరెక్టర్ సంతకం అవసరం కాగా.. అయితే కాంప్లెక్స్‌లోని కాంట్రాక్టు ఉద్యోగులైన హర్ష్‌కుమార్ క్షీరసాగర్, యశోదా శెట్టి, ఆమె భర్త బీకే జీవన్‌లు ఇండియన్ బ్యాంకుకు ఇచ్చే పత్రాలను ఫోర్జరీ చేశారు. ఇక ఆ ఫేక్ డాక్యుమెంట్స్‌ను ఉపయోగించి ఇంటర్నెట్ బ్యాంకింగ్‌ను యాక్టివేట్ చేసి.. ఆ అకౌంట్ నుంచి తమ అకౌంట్లలోకి కోట్లాది రూపాయల నిధులను ట్రాన్స్‌ఫర్ చేసినట్లు వెల్లడైంది. డిపార్ట్‌మెంటల్ డిప్యూటీ డైరెక్టర్ 6 నెలల తర్వాత ఈ కుంభకోణాన్ని గుర్తించడం గమనార్హం. దీనికితోడు వీరిద్దరూ కాంట్రాక్ట్ ఉద్యోగులు అయినా.. వారి జీవన విధానం, కార్లు, బైక్‌లు, ఫ్లాట్‌ల విషయం తెలిసి.. వారిపైనా మొదట అనుమానం రాగా.. విచారణలో వాళ్లే నిందితులు అని తేలింది.

# సీసీ కెమెరాల మధ్యే ఇంటర్ ప్రాక్టికల్స్



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27: తెలంగాణ ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ పరీక్షల ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. ఈ షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది మార్చి 5 నుంచి 15 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. ఇక ఫిబ్రవరి 3 నుంచి 22వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగను న్నాయి. అయితే ఈసారి ఇంటర్ ప్రాక్టికల్స్ సీసీ కెమెరాల నిఘా నీడలో నిర్వహించాలని ఇంటర్‌బోర్డు నిర్ణయించింది. ఇప్పటివరకు విద్యార్థులకు వచ్చిన మార్కులను ఇంటర్ బోర్డు పోర్టల్‌లో నమోదుచేసేటప్పుడు మాత్రమే సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరిగేది. కానీ ఈసారి ప్రాక్టికల్స్ నిర్వహించే సుమారు 900 ల్యాబ్‌లలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య స్పష్టం చేశారు. రాష్ట్రంలో చాలా ప్రైవేటు, కార్పొరేటు కాలేజీలు ప్రాక్టికల్స్ చేయించకుండానే అధిక శాతం మంది విద్యార్థులకు పూర్తి మార్కులు ఇస్తున్నాయి. ఈ విషయాలు బయటకు రాకుండా ఆయా కాలేజీల యాజమాన్యాలు అధికారులను ప్రలోభపె ట్టి మచ్చిక చేసుకుంటున్నా రనే ఆరోపణలు సైతం వస్తున్నా యి. ఇలాంటివాటికి చెక్ పెట్టేందుకు ఇంటర్ బోర్డు సీసీ కెమెరాల నీడలో ప్రాక్టికల్స్ నిర్వహించేందుకుఏర్పాట్లు చేస్తుంది.అలాగే ఇంటర్ పరీక్షల నిర్వహణలో కూడా పలు మార్పులు చేయనున్నారు. ఈసారి కొత్తగా ప్రశ్నపత్రాలపై క్యూఆర్ కోడ్‌తోపాటు సీరియల్ నంబరును సైతం ముద్రించనున్నారు. ఒకవేళ ఏదైనా పరీక్ష కేంద్రం నుంచి పేపర్ లీకైతే ఆ సీరియల్ నంబరు ఆధారంగా వెంటనే ఏ పరీక్ష కేంద్రం నుంచి పేపర్ లీకైందో గుర్తించేందుకు వీలుగా క్యూఆర్ కోడ్‌లో వివరాలు పొందుపరచ నున్నారు. అలాగే ప్రశ్నపత్రాలు తడవకుండా ఈసారి బండిళ్లను లోడెన్సిటీ పాలీఇథలిన్ (ఎల్‌డీపీఈ) బ్యాగుల్లో పంపించనున్నారు. ఒకవేళ వాటిని మధ్యలో విప్పితే మళ్లీ అతకవు. దీంతో లీకైనట్లు గుర్తించవచ్చు. గతంలో ఇంటర్ హాల్‌టికెట్లను వారం,పది రోజులుముందుగా విడుదలచేసేవారు. ఈసారి 4 వారాల ముందుగా జారీ చేయనున్నారు. అంటే ఫిబ్రవరి తొలి వారంలోనే హాల్‌టికెట్లు జారీ చేసే అవకాశం ఉంది. ఈ మేరకు విద్యార్థుల మొబైల్ నంబర్లకు మెజేస్ కూడా అందుతుంది. అందుకు విద్యార్థుల నుంచి రెండేసి ఫోన్ నంబర్లు తీసుకొని, రెండింటికీ మెసేజ్‌లు పంపను న్నారు. ఏదైనా సమస్య వస్తే విద్యార్థులు ఫోన్లు చేసేందుకు వీలుగా హాల్‌టికెట్లపై హైదరాబాద్ ఇంటర్‌బోర్డు కార్యాలయంలో ఉండే పరీక్షల కంట్రోలర్‌తోపాటు ఆయా జిల్లాల ఇంటర్ విద్యాధికారు (డీఐఈఓ)ల మొబైల్ నంబర్లు పంపించనున్నారు

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దార్శనికత..



*భావితరాలకు స్ఫూర్తిదాయకం*
*ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి*
*కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో*
*ఆర్థిక సంస్కరణల సారథికి ఘన నివాళి*

ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27: విజ్ఞానం, వినయం కలిగిన అత్యంత విశిష్ట నేత భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని.. దేశ ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులను సమూలంగా మార్చివేసిన గొప్ప దార్శనికుడు అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురారెడ్డి అన్నారు. కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, తదితర నేతలతో కలిసి శుక్రవారం మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి.. ఘన నివాళులు అర్పించారు. రెండు నిమిషాలపాటు మౌనం పాటించి సంస్కరణాల పితామహుడికి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. ఆర్థిక మంత్రిగా, ఆపై పదేళ్లపాటు ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి.. దేశాన్ని ద్రవ్యోల్బణ గండం నుంచి గట్టెక్కించారని, దేశ పురోభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. 2004లో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక.. మన్మోహన్ సింగ్ పదేళ్లపాటు ఆర్థిక వ్యవస్థకు దిశా నిర్దేశం చేశారని, సంక్షేమానికీ పెద్దపీట వేశారని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా.. కోట్లాదిమంది పేద ప్రజలకు పని చూపించి.. వారి ఆకలి బాధలు తీర్చారని అన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత కోసం.. 2005లో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారని గుర్తు చేశారు. విద్యాహక్కు చట్టం, భూసేకరణ చట్టాలతో ప్రజలకు మేలు జరిగేలా చూశారని అన్నారు. మన్మోహన్ సింగ్ ముందుచూపు ఉన్న నేత అని, మచ్చలేని విశిష్ట నేతను కోల్పోవడం ఎంతో బాధాకరమని ఎంపీ ఈ సందర్భంగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, మహిళా జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు మిక్కిలినేని నరేంద్ర, కొప్పుల చంద్రశేఖర్, సంతోష్ కుమార్, మంకెన వాసు, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, దీపక్ చౌదరి, దుంపల రవి తదితరులు పాల్గొన్నారు.

# అడ్రియాల గనికి బంగారు భవిష్యత్తు

**కోల్ ఇండియా టెక్నికల్ అడ్వయిజర్ డా: వీరారెడ్డి**





కమాన్ పూర్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27: దేశంలోని అతి పెద్ద బొగ్గు గనుల సంస్థ కోల్ ఇండియా టెక్నికల్ అడ్వయిజర్ డాక్టర్ : బి.వీరారెడ్డి శుక్రవారం అడ్రియాల గనిలో పర్యటించారు. తెలంగాణ ప్రాంతం సూర్యాపేట జిల్లాకు చెందిన డాక్టర్ బి.వీరారెడ్డి సింగరేణిలో సుదీర్ఘకాలం పనిచేసి,కోలిండియా సంస్థ టెక్నికల్ డైరెక్టర్ గా పనిచేసి 31.8.2024న పదవీ విరమణ పొందారు. బొగ్గు గనులలో అపార అనుభవం కలిగిన వీరారెడ్డి సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం గత నెలలో టెక్నికల్ అడ్వైజర్ గా నియమించారు. ఈ క్రమంలో దేశంలోనే అతి పెద్ద గనిగా పేరొందిన అడ్రియాల గని నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించిన వీరారెడ్డి ఈ ప్రాంతానికి పర్యటనకు రావడం జరిగింది. అడ్రియాల గనిలో జీ.ఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియా ఇంజనీర్ కె యాదయ్య, ఎస్ ఓ టు జీఎం గుంజపడుగు రఘుపతి, మేనేజర్ కొడం జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ పీ. రఘురాం,సీనియర్ పీఓ లట్టి రవిచంద్రలు, ఇతర అధికారులు ఈయనకు ఘన స్వాగతం పలికారు. గనికి బంగారు భవిష్యత్ : వీరారెడ్డి దేశంలోనే అతిపెద్ద గనిగా పేరుందిన అడ్రియాల గనికి బంగారు భవిష్యత్తు ఉందని కేంద్ర మంత్రిత్వ శాఖ కోల్ ఇండియా టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ బి. వీరారెడ్డి అన్నారు. దేశంలో ఓపెన్ కాస్ట్ లలో బొగ్గు ఉత్పత్తి తగ్గుతున్న దృష్ట్యా, భూగర్భగనులపై దృష్టి సారించవలసిన ఆవశ్యకత ఉందన్నారు. 600 మీటర్ల లోతు నుండి 800 మీటర్ల లోతులో ఉన్న బొగ్గు తీయాలంటే ఇక అడ్రియాల లాంటి ఎన్నో లాంగ్ వాల్ గనులు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ గనిలో నాలుగు సీమ్ లు, 12 ప్యానల్స్ ఉన్నాయని, సుమారు 555 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతము అత్యధిక లాంగ్ వాల్ టెక్నాలజీ ద్వారా బొగ్గు తొలగిస్తున్నారు అన్నారు ఎన్ని అష్ట కష్టాలు వచ్చినా అధికారులు,సూపర్వైజర్లు, కార్మికులు కలిసి ఈ గనిలో బొగ్గు ఉత్పత్తి సాధించడం వారి పట్టుదలకు నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో రోడ్డు హెడర్స్ కంటిన్యూస్ మైనర్స్ వంటి యంత్రాలు ఈ గనిలో ప్రవేశపెడుతున్నారని ఆయన తెలిపారు. ఉద్యోగులకు కష్టాలు తగ్గాలని ఉద్దేశంతో మ్యాన్ వైన్డింగ్ ఏయిర్ షాఫ్ట్ ను నిర్మించబోతున్నారన్నారు. అడ్రియాల గానే అభివృద్ధికి ప్రతి ఉద్యోగి రక్షణతో కూడిన ఉత్పత్తిపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతానికి విచ్చేసిన బి. వీరారెడ్డిని రామగిరి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు పీవీరావు,కాపర్తి వెంకటేష్,జ్యోతుల ప్రవీణ్,చిలుక సురేష్,సూత్రం శ్రీధర్ లు సెంటినరీ కాలనీ సింగరేణి గెస్ట్ హౌస్ లో ఘనంగా శాలువాతో సన్మానించారు.

## నిమ్స్‌లో ఓపీ సేవలు బంద్

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27: భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి దేశమంతా నివాళులర్పిస్తోంది. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి కూడా మన్మోహన్‌సింగ్‌కు నివాళు లర్పించింది. అయితే మాజీ ప్రధాని మృతికి నివాళిగా శుక్రవారం ఓపీ(ఔట్ పేషెంట్) సేవలను నిలిపివేస్తున్నట్లు నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ బీరప్ప ప్రకటించారు. కేవలం ఎమర్జెన్సీ, క్యాజువలిటీ సర్వీసులు మాత్రమే పని చేస్తాయని పేర్కొన్నారు. ఓపీ సాధారణ సేవలు డిసెంబర్ 28 నుంచి అందుబాటులోకి వస్తాయని డాక్టర్ బీరప్ప స్పష్టం చేశారు. ఓపీ సేవలను ఆకస్మికంగా నిలిపివేయడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన తాము ఎక్కడ చూయించుకోవాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఓపీ సేవలు బంద్ చేస్తున్నట్లు ఎలాంటి ప్రకటన చేయకపోవడం, ఇక్కడికి వచ్చాక సేవలు నిలిపివేసినట్లు తెలియడంతో రోగులు, వారి అటెండర్లు నిమ్స్ డాక్టర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

పివి ప్రధాని కాకుండా ఉండివుంటే భారతదేశ గతి మరోలా ఉండేది. ఇప్పటిలా దేశం పరుగెత్తేది కాదేమో. ఆర్థిక సంస్కరణలతో దేశానికి పునాది వేసిన పివి...తన కార్యాచరణ కోసం నిపుణులైన వారిని ఆనాడు ఎంపిక చేసుకున్నారు. అలా ఎంపిక చేసుకున్న వారిలో అగ్రగణ్యులు మన్మోహన్ సింగ్. ఆర్థిక సంస్కరణ లకు బీజం వేయాలన్న లక్ష్యంతో పివి చాల లోతుగా ఆలోచించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ క్రమంలో ఆనాడు ప్రణబ్ ముఖర్జీ లాంటి వారిని కూడా కాదని ఆర్థిక శాఖను ఏరికోరి మన్మోహన్ సింగ్‌కు కట్టబెట్టారు. తన ప్రణాళిక మేరకు మన్మోహన్ మాత్రమే పనిచేయగల సమర్థుడని పివి నమ్మారు కాబట్టే ఆర్థిక సంస్కరణల రథం పరుగెత్తింది. ఆర్‌బిఐ గవర్నర్‌గా మాత్రమే.. పెద్దగా ఎవ్వరికీ గుర్తింపులేని మన్మోహన్ ఆనాడు పివి కేబినేట్‌లో చేరడంతో ఆయన ప్రతిభ కూడా బయటపడింది. పివి ప్రధానిగా బాధ్యతలు చేపట్టే నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉంది. విదేశీ బ్యాంకుల్లో బంగారం కుదువబెట్టారు. నిరుద్యోగం తాండవిస్తోంది. ఇవన్నీ బాగా ఆకళింపుచేసుకున్న నేతగా పివి నరసిహారావు ముందుగా దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దాలన్న సంకల్పంతో తన కార్యాచరణను ప్రారంభించారు. అలా పివి తనకు చేదోడువాదోడుగా, రాజకీయ మకిలి అంటని మన్మోహన్‌ను ఎంచుకోవడం ఓ పెద్ద మైలురాయిగా చెప్పుకోవాలి. అలా పివి మార్గనిర్దేశనంలో మన్మోహన్ ఆర్థికమంత్రిగా తనవంతు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఆ సంస్కరణలే నేటికీ మనకు అన్నం పెడుతున్నాయి. పివి తీసుకుని వచ్చిన సంస్కరణలను ఆనాడు అంతా వ్యతిరేకించి నా.. ఇవాళ మనమంతా విదేశాల వైపు

ప్రధాని పీవీ నరసింహారావు కూడా సభ్యులను ఒప్పించే భారం మన్మోహన్ పై వేసి మౌనంగా ఉండిపోయారు. ఈనేపథ్యంలో మన్మోహన్ తోటి సభ్యులను ఒప్పించి.. మెప్పించి ముందడుగు వేశారు. ప్రధానిగా పీవీ నరసింహారావు బాధ్యతలు చేపట్టగానే.. ఆర్థికమంత్రిగా మన్మోహన్ సింగ్‌ను ఎంపిక చేశారు. ఈ నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఎట్టకేలకు ఆయన 1991 జులై 24న గతంలో ఎప్పుడూ చూడని, భారత్ తలెత్తుకుని ముందుకు సాగేలా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. తన బడ్జెట్‌లోని వివిధ అంశాలను మన్మోహన్ ఆనాడు మీడియాకు స్పష్టంగా వివరించారు. దానిని 'బ్జడెట్ విత్ హ్యూమన్ ఫేస్'గా అభివర్ణించారు. తీవ్ర విమర్శల మధ్య కూడా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరల పెంపును సమర్థించారు. మరోవైపు సొంత పార్టీ నేతల్లో వచ్చిన అసంతృప్తిని నాటి ప్రధాని నరసింహారావు గమనించి.. ఆగస్టు1న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ మీటింగ్ ఏర్పాటుచేశారు. ఎంపీలు తమ ఆగ్రహం, అసంతృప్తిని బహిరంగంగా వెళ్లగక్కేందుకు అవకాశం ఇచ్చారు. వాటిని మన్మోహన్ నేరుగా ఎదుర్కొని సమాధానం చెప్పేలా నరసింహారావు మౌనంగా ఉన్నారు. ఈ సమావేశం 2, 3 తేదీల్లో ఇది సుదీర్ఘంగా కొనసాగింది. వాటిల్లో కూడా ప్రధాని పాల్గొన్నారు. ఈసందర్భంగా మన్మోహన్‌కు కేవలం మణిశంకర్ అయ్యర్, నాథూరామ్ మిర్ధా నుంచి మాత్రమే మద్దతు లభించింది. ఇది రాజీవ్‌గాంధీ ఆకాంక్షలకు తగినట్లు ఉందని నాడు అయ్యర్ వర్ణించారు. సభ్యులను శాంతపర్చేందుకు నాడు మన్మోహన్ ఎరువుల ధరల్లో స్వల్ప తగ్గింపును చేశారు. ఎల్‌పీజీ, పెట్రోల్ ధరల్లో మాత్రం రాజీ పడలేదు. మొత్తం మీద అన్ని పక్షాలను

అతిపెద్ద కార్యక్రమం సాగింది. ఇవాళ మారుమూల గ్రామాలకు చెందిన వారు కూడా ఉన్నత చదువులకు విమానా లెక్కి వెళుతున్నారంటే అందుకు ఆనాటి ప్రధాని పివి దార్శనికత కారణం. ఆయన ఇచ్చన వెసలుబాటుతో మన్మోమన్ సింగ్ ఆర్థికరంగాన్ని బలోపేతం చేసేలా కార్యక్రమాల కు శ్రీకారం చుట్టారు. యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు మన్మోహన్ సింగ్ దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో విపక్షాలు ఆయన్ను 'మౌన ప్రధానమంత్రి' అంటూ విమర్శలు చేశాయి. ప్రధానంగా నేటి ప్రధాని మోడీ ఈ విషయంలో ఓ అడుగు ముందుకు వేసి మౌనముని అంటూ విమర్శించారు. ఆర్థిక దివాళ అంటూ విమర్శలు చేశారు. అయితే మన్మోహన్ పదేళ్ల కాలం నాటి ఆర్థిక వ్యవస్థకు, నేడు మోడీ అనుసరిస్తున్న ఆర్థిక వ్యవస్థ తీరును పరిశీలిస్తే మనమంతా ఎక్కడ ఉన్నామో గమనించవచ్చు. ధరల పెరుగుదల, జిఎస్టీ పేరుతో పన్నుల భారం వంటివన్నీ చూస్తున్నాం. కానీ మన్మోహన్ కాలంలో జిడిపికి నేటి జిడిపికి తేడా గమనించవచ్చు. ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల, పెట్రో ధరల సవారీ, నిరుద్యోగం, డాలర్ మారకం రేటు అన్నీ గమనిస్తే..మన్మోహన్ ఆర్థిక విధానాలు ఎంత బాగున్నాయో అర్థం చేసుకోవచ్చు. కానీ వీటిని అర్థం చేసుకోని వారు ఇద్దరు మాత్రమే ఉన్నారు. వారిలో ఒకరు ప్రధాని మోడీ, రెండోవారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాత్రమే. కాంగ్రెస్‌లో ఉన్నా మన్మోహన్ ఏనాడూ ఆర్థిక విధానాల నుంచి పక్కకు తొంగిచూడలేదనడానికి ఇదే నిదర్శనం. పివి– మన్మోహన్ నిర్ణయాలను పరికిస్తే నేటి మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు దిగదుడుపే.

మిర్యాలగూడ, యదార్ధవాది ప్రతినిధి, డిసెంబర్ 27 : దేశానికి ముందుచూపుతో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన మహా వ్యక్తి మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. డా. మన్మోహన్ సింగ్ అకాల మరణానికి సంతాపం ప్రకటిస్తూ స్థానిక రాజీవ్ భవన్ లో వారి చిత్ర పటానికి పూలమాలను వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ భారతదేశ ప్రధానిగా నెహ్రూ తర్వాత వరుస గా 10 ఏళ్లు ప్రధానిగా చేసిన ఘనత మన మన్మోహన్ సింగ్ దని, 1990 లో మన దేశ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో చిక్కుకుపోతున్న సమయంలో ఆనాటి ప్రధాని పీవీ నరసింహారావు నేతృత్వంలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు స్వీకరించి దేశంలో ఆర్థిక సంస్కరణలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మా పొట్టలు కొట్టకండి..

## మా కుటుంబాలను బజార్ల పడేయకండి..

## రానాపూర్ గీత కార్మికుల మొర..



కమాన్ పూర్, యదార్ధవాది ప్రతినిధి, డిసెంబర్ 27: మా పొట్టలు కొట్టి మా కుటుంబాలను బజార్ల పడేయకండి అని రానాపూర్ గీత కార్మికులు ప్రభుత్వాన్ని మరియు ఎన్టిపిసి యాజమాన్యాన్ని కోరుతున్నారు. శుక్రవారం రానాపూర్ ఈత వనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతారు. రానాపూర్ కన్నాల గ్రామ శివారులో రెండు గ్రామాల గీత కార్మికులు ఈత చెట్లను సుమారు 500 గీత కార్మికుల కుటుంబాలు గీసుకుంటూ కలు అమ్ముకుంటూ అమ్ముకుంటూ జీవనం గడుపుతున్నారు. 1975– 80 సంవత్సరంలో మధ్యకాలంలో కన్నాల రాణాపూర్ శివారులోని వందలాది ఎకరాల వ్యవసాయ భూములు ఎన్టిపిసి పవర్ ప్రాజెక్టు కోసం రైతుల నుండి కేంద్ర ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. ప్రాజెక్టు నీటి నిల్వ కోసం రైతుల నుంచి భూమి సేకరణ చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం డ్యామ్ లో ఉన్న ఈత చెట్లను స్ఫూర్తిగా తొలగిస్తూ బూడిద చెరువు నిర్మాణం చేయడం కోసం ఎన్టిపిసియమాన్యం చట్ట వ్యతిరేక పనులకు పాల్పడుతుంది. ఈత చెట్లను తీసివేయడం వెంటనే ఆపివేయాలని తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి కన్నాల మరియు రానాపూర్ గౌడ సంఘం కార్మికులు కోరుతున్నారు. వాల్టాకు వ్యతిరేకంగా ఈత చెట్లను నరకడం సరికాదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు ఏ గోలపు రాజయ్య గౌడ్, నాగుల నారాయణ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ బాలగోని కుమార్ గౌడ్, సర్వాయి పాపన్న తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు పడాల రమేష్, మేడకోన రాజయ్య గౌడ్, ఎరుకల తిరుపతి గౌడ్, ఎరుకల రాముడు గౌడ్, వీరగోని శ్రీనివాస్ గౌడ్, రవి గౌడ్ మునిగల రంగయ్య గౌడ్ ఏ గోలపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన గూటికి ఆమంచి...

ఒంగోలు, యదార్ధవాది ప్రతినిధి, డిసెంబర్ 27: చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమెహన్. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒకానొక టైంలో జిల్లా రాజకీయాలను ఏలిన నేత. కానీ ఇప్పుడు ఆయన రాజకీయ భవితవ్యం అగమ్యగోచరంగా మారింది. చీరాల సెగ్మెంట్లోని వేటపాలెం జడ్పీటీసీ సభ్యుడిగా గెలిచి తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆమంచి.. 2009లో కాంగ్రె స్ అభ్యర్థిగా చీరాల నుంచి పోటీ చేసి తొలిసారి అసెంబ్లీలో అడుగుపె ట్టారు. ఆ తర్వాత 2014లో నవోదయం పార్టీ అభ్యర్థిగా ఆటో గుర్తుపై రెండో సారి పోటీ చేసి చీరాలలో తిరిగి విజయం సాధించా రు. తర్వాత టీడీపీలో చేరిన ఆయన.. మంత్రి పదవి ఆశించి.. అది దక్కకపోవడంతో గత ఎన్నికల ముందు వైసీపీ నీడకు చేరారు. 2019 ఎన్నికల్లో చీరాల నుంచి పోటీ చేసిన ఆయన టీడీపీ అభ్యర్థి కరణం బలరామకృష్ణమూర్తి చేతిలో పరాజయం పాలయ్యారు. అయితే ఆ తర్వాత జరిగిన పరిణామాలతో కరణం బలరాం వైసీపీలో చేరడంతో..చీరాలలో కరణం, ఆమంచిల మధ్య ఆధిపత్యపోరు తీవ్ర స్థాయికి చేరింది. వారి విభేదాలకు చెక్ పెట్టడానికి వైసీపీ అధ్యక్షుడు ఆమంచిని పర్చూరు వైసీపీ ఇంచార్జ్ గా పంపారు. అక్కడ గెలవడం కష్టమన్న భావనతో ఆమంచి తిరిగి చీరాలకు వచ్చి అక్కడ నుంచి పోటీ చేయడానికి గ్రౌండ్ వర్క్ కూడా చేశారు.అయితే చీరాల వైసీపీ టికెట్ తనకే దక్కుతుందని ధీమాతో కనిపించిన ఆమంచికి జగన్ షాక్ ఇచ్చారు. చీరాల వైసీపీ టికెట్ ఎమ్మెల్యే బలరాం కుమారుడు కరణం వెంకటేష్‌కు కేటాయించి.. ఆమంచికి పర్చూరు టికెట్ ఆఫర్ చేశారు. అందుకు ఆమంచి తిరస్కరించి.. తన రాజకీయ జీవితం ఇచ్చిన చీరాలకే ఫిక్స్ అవుతానని వైసీపీకి గుడ్ బై చెప్పేశారు.?ఇక గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు ఆమంచి కృష్ణమోహన్. తన ప్రత్యర్థిని ఒడిస్తానని చెప్పి మరి చేసి చూపించారు ఆమంచి. చీరాల నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసిన ఆయన.. నలభై వేల ఓట్లు సాధించారు. వైసీపీ తరపున పోటీ చేసిన కరణం వెంకటేశ్ ఓట్లు చీల్చడంలోనూ.. ఆయన ఓటమి లోనూ.. అమంచి చాలా కీలకపాత్రే పోషించారు. మొత్తానికి తాను అనుకున్న గోల్ అయితే రీచ్ అయిన ఆమంచి.. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కీలకంగా ఉన్నా అంత సంతృప్తిగా ఫీల్ కావడం లేదట. ఈ వ్యవహారమే ఇప్పుడు పొలిటికల్ గా హాట్ టాపిక్ గా మారింది.ఆమంచి కృష్ణ మోహన్ జనసేన పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారని చర్చ జరుగుతోంది. ఇప్పటికే జనసేన పార్టీ వర్గాలతో సైతం ఆయన సంప్రదింపులు జరిపినట్లు టాక్ నడుస్తుంది. గతంతో కూడా తాను పవన్ కల్యాణ్ పై చేసిన విమర్శలు.. వైసీపీ అధిష్టానం సూచిస్తేనే మాట్లాడినట్టు పలు వేదికల్లో ఓపెన్ గానే వ్యాఖ్యానించారు. ఎలక్షన్ కి ముందు కూడా ఆయన జనసేనలో చేరతారని జోరుగా ప్రచారం జరిగింది. దాంతో మళ్లీ ఆమంచి జనసేన లో జాయినింగ్ అంటూ వాదనలు వినిపిస్తున్నాయి.మరోవైపు ఆమంచి కృష్ణమెహన్ సొదరుడు ఆమంచి స్వాములు ఇప్పటికే జనసేన పార్టీలో యాక్టీవ్ గా ఉన్నారు. గత ఎన్నికల్లో గిద్దలూరు, చీరాల నుంచి టికెట్ ఆశించి.. కూటమి సమీకరణాల్లో పోటీ చేయకుండా ఉన్నారు స్వాములు. అయితే గత కొన్నేళ్లుగా అన్న తమ్ముళ్ల మధ్య వైరం ఏర్పడింది. వారిద్దరూ మధ్య మాటలు కట్ అయ్యాయని కూయ అంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇద్దరి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారడంతో.. ఇద్దరు రాజీకి వచ్చి ఓకే పార్టీలో కొనసాగుతారా అని చర్చ జరుగుతోంది. ఒకవేళ ఇద్దరు ఓకే పార్టీలో ఉంటే జనసేనకు డబుల్ బొనాంజాగా మారతారని అనుకుంటున్నారు. అలానే ఆమంచి బ్రదర్స్ మళ్లీ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో చక్రం తిప్పే ఛాన్స్ కూడా ఉందని డిస్కన్ చేసుకుంటున్నారు.అయితే ఆమంచి కృష్ణమెహన్ కు.. మాజీ మంత్రి బాలినేనికి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా వ్యవహారం ఉందని చెబుతున్నారు. బాలినేని శ్రీనివాసరెడ్డి కొద్ది కాలం క్రితమే జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు. మరి ఈ పరిస్థితుల్లో కృష్ణమెహన్ జనసేనలోకి రావడాన్ని బాలినేని అడ్డకుంటారని కూడా టాక్ నడుస్తోంది. సంక్రాతి తర్వాత జనసేనలో చేరేందుకు ఆమంచి భావిస్తున్నారట. ఇటు పవన్ కళ్యాణ్ నుంచి కూడా ప్రస్తుతానికి ఎటువంటి సిగ్నల్స్ రాలేదని.. ఆ చర్చల్లో ఆమంచి కృష్ణ మోహన్ ఉన్నారని ప్రచారం జరగుతోంది.రాజకీయ భవిష్యత్తు కోసం ఆమంచి కృష్ణ మోహన్ ఏం నిర్ణయం తీసుకోబోతున్నారు ? జనసేనాని ఆయన రాకకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారా ? ఆమంచి చేరికను బాలినేని అడ్డుపడతారా ? చేరిన తర్వాత అమంచి సోదరులు మళ్లీ కలిసిపోయి ఉమ్మడి జిల్లాలో మళ్లీ చక్రం తిప్పగలరా అని చర్చించుకుంటున్నారు.

# తెరపైకి పరకామణి ఇష్యూ...

తిరుమల, యదార్ధవాది ప్రతినిధి, డిసెంబర్ 27: తిరుమలలో జరిగిన లీలలు ఒకొక్కటిగా బయటపడుతున్నాయి. అక్కడి ఓ ఉద్యోగి కన్ను శ్రీవారి హుండీపై పడింది. ఆ వ్యక్తి పెద్ద జియ్యంగార్ తరపున పని చేశాడట. ఏళ్ల తరబడి శ్రీవారి పరకామణిలో ఫారెన్ కరెన్సీ, నగలు కొల్లగొట్టాడు. అతడ్ని పట్టుకున్న అధికారులు, అతడితో రాజీ పడినట్టు తెలుస్తోంది. చివరకు దొంగిలించిన మనీ ద్వారా కూడబెట్టిన ఆస్తులను కొంతమంది అధికారులు రాయించుకున్నట్లు తెలుస్తోంది. ఇదే ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది.కరోనా సమయంలో జరిగిన ఈ వ్యవహారంపై చర్చ జరుగుతున్నా, ఇప్పుడు తారాస్థాయికి చేరింది. 2020–23 సమయంలో బంగారాన్ని ఎలాగైతే స్మగర్లు అక్రమ రవాణా చేస్తున్నారో, ఆ విధంగా శ్రీవారికి వచ్చిన విదేశీ కరెన్సీ(డై మండ్స్, అమెరికన్ కాయన్స్)ని నొక్కేశాడట సదరు ఉద్యోగి. హండీకి వచ్చిన డాలర్లను మూడో కంటికి తెలీకుండా గుట్టుచప్పుడు కాకుండా దొంగలించాడు. సిబ్బంది చెక్ చేసినా ఎక్కడా దొరికేవాడు కాడట. దొంగతనం చేసిన తర్వాత కడుపులో ఉన్న సొత్తును చెన్నైలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి వాటిని తొలగించుకుని వచ్చేవాడని చెబుతు న్నారు.దొంగిలించిన డబ్బుతో భారీగా ప్రాపర్టీలనుకొనుగోలు చేశాడు. చివరకు విజిలెన్స్ అధికారులకు ఆ వ్యక్తి అడ్డంగా దొరికిపోయాడు. దీంతో ఇంటిగుట్టు బయటపడింది. విజిలెన్స్‌లో సతీష్ కుమార్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై ఎఫ్ఐఆర్ సైతం నమోదు చేశారు.పోలీసులు ఆ వ్యక్తిని అరెస్ట్ చేయలేదు. కొందరు టీటీడీ అధికారులు పోలీసులతో కుమ్మక్కై డీల్ సెట్ చేసుకున్నారన్నది ఫస్ట్ పాయింట్. ఎఫ్ఐఆర్ అయిన తర్వాత కేసు రిజిస్టర్ చేయకుండా ఈ వ్యవహారాన్ని లోక్ అదాలత్‌కు తీసుకెళ్లారు. ఆయన దొంగలించిన ఆస్తుల్లో 70 లేదా 80 కోట్ల రూపాయలను టీటీడీకి విరాళం ఇచ్చినట్టు చేశారు.అసలు కథ ఇక్కడే మొదలైంది. శ్రీవారికికి వచ్చిన డైమండ్స్, బంగారం రూపంలో వచ్చిన కానుకల విలువ దాదాపు 90 కోట్ల రూపాయలు ఉంటుందని ఓఅంచనా. ఓవరాల్‌గా200 కోట్లరూపాయల కానుకలు నొక్కేశాడు. ఆ మొత్తాన్ని కొందరు టీటీడీ అధికారులు, పోలీసులు, కొందరు వైసీపీ నేతలు రాయించుకున్నారన్నది ప్రధాన ఆరోపణ. దీనిపై విచారణ జరిగిపించాలన్నది టీటీడీ బోర్డు భాను ప్రకాశ్ ప్రధానడిమాండ్. ఈవ్యవహారాన్నిటీటీడీ ఛైర్మన్‌కుఫిర్యాదు చేశారాయన. ఇప్పుడు దీని చుట్టూనే తిరుగుతోంది. ఈ వ్యవహారాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానంటున్నారు. పరకామణి వ్యవహారం రాబోయే రోజుల్లో ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో చూడాలి.

## ఘనంగా లక్ష కుంకుమార్చన



సూర్యాపేట, యదార్ధవాది ప్రతినిధి, డిసెంబర్ 27 : జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో గత 12 రోజులుగా నిర్వహిస్తున్న ధనుర్మాస వ్రత మహోత్సవములలో భాగంగా శుక్రవారం ఉదయం భక్తులందరూ కలిసి సామూహిక లక్ష కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు భక్తులచే అమ్మవారికి అష్టోత్తర నామాలు జరిపించారు. అమ్మవారికి మంగళ నిరాజనాలు పలుకుతూ మహాలక్ష్మీ నమోస్తుతే.... అంటూ భక్తులు అమ్మవారిని స్తుతించారు. ప్రతిరోజు ప్రతి ఇంట్లో అమ్మవారిని ఎలా ఆరాధించాలో తెలియజేశారు. మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అండాల్ గోష్టి మహిళా భక్త బృందం చక్కటి సేవలు అందించారు. పూజ అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందజేశారు. అర్చకులు సంకర్షణాచార్యులు, శ్రీహరి ఆచార్యులు, ఫణికుమార్ ఆచార్యులు, హరిచరణ్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడలు

**-రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతగా నిలవాలి..**

**-పిసిసి సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి**



సూర్యాపేట, యదార్ధవాది ప్రతినిధి, డిసెంబర్ 27 : క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడాపోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోందని పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు.శుక్రవారం పిల్లలమర్రిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మైదానంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సూర్యాపేట జిల్లా నుండి ఎంపికైన కబడ్డీ క్రీడాకారులకు కొప్పుల వేణారెడ్డి మాజీమంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఫోటో లోగోతో కూడిన టీ షర్ట్స్ అందించారు.ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడారు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు.స్వతహాగా ఫుట్‌బాల్ క్రీడాకారుడైన సీఎం రేవంత్‌రెడ్డి క్రీడలను, క్రీడాకారుల ను ప్రోత్సహించడంలో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూని వర్సిటీని సైతం ఏర్పాటు చేయబోతున్నారన్నారు. గత ప్రభుత్వం క్రీడలను పూర్తిగా విస్మరించిందన్నారు.క్రీడలకు, క్రీడాకారులకు నిలయమైన సూర్యాపేట జిల్లా ఎంతో మంది క్రీడల ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందారన్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో సత్తాచాటాలన్నారు.

ఆర్థిక సంక్షోభం ఉన్న పరిస్థితుల్లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి దేశ ఆర్థిక వృద్ధిరేటును పరుగులు పెట్టించిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ అన్నారు. మన్మోహన్ సింగ్ గారి మృతి పట్ల సంతాపం తెలుపుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ.. ఆర్థిక శాస్త్రవేత్తగా తన జీవితాన్ని ప్రారంభించిన మన్మోహన్ సింగ్ అంచలంచెలుగా ఎదుగుతూ దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు పనిచేసి భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపారని అన్నారు. తెలుగు జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ పివి. నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ ని ఆర్థిక మంత్రిగా నియమించి దేశ ఆర్థిక ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ బాధ్యతలు చేపట్టాక పీవీ నరసింహారావు సారధ్యంలో తిరిగి వాటిని దేశానికి తీసుకువచ్చి భారతదేశాన్ని ఆర్థికంగా పటిష్టపరిచారని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పేర్కొన్నారు. ఆయన మరణం దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని చెప్పారు. మన్మోహన్ సింగ్ కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతున్ని కోరారు. దేశానికి ఆయన చేసిన సేవలు కొనియాడారు మన్మోహన్ సింగ్ చిత్తశుద్ధి ప్రజాసేవ పట్ల అంగిత భావం మనందరికీ స్ఫూర్తిదాయకం గా నిలుస్తుందన్నారు ఈ శ్రద్ధ దారుణంలో ఆయన కుటుంబ సభ్యులకు ఆత్మీయులకు తన సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్ లో వివిధ విభజన అధ్యక్షులు తదితరులు ఉన్నారు

ఆర్థికంగా సామాజికంగా తీవ్ర అన్యాయం జరుగుతున్నందున అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున మహబూబాబాద్ అసెంబ్లీ స్థానాన్ని ఆశించడం జరిగిందని తెలుపుతూ, టిక్కెట్ రాకపోయినా పార్టీ ఆదేశం ప్రకారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నిరంతరం కష్టపడి పని చేస్తానే, పార్టీ కార్యకర్తలతో, నా అభిమానులతో కలిసి పార్టీ బలోపేతం చేస్తూనే, పార్టీ టికెట్ ఇచ్చిన అభ్యర్థుల గెలుపు కొరకు కష్టపడి పని చేసాను, నిత్యం ప్రజలలో ఉంటూ పార్టీ ఇచ్చే కార్య క్రమాలను, ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలను, ప్రజల వద్దకు తీసుకెళ్లడం జరుగుతుంది. నాలాంటి సామాజిక వర్గానికి కనీసం ఎమ్మెల్సీగా నైనా అవకాశం కల్పించి మా గొంతును చట్ట సభలలో వినిపించే అవకాశం కల్పించాలని పార్టీ పెద్దలను కొరడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సామాజిక వర్గం ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో మమేకమై కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడిన ఏకలవ్య సామాజిక వర్గానికి చెందిన నాకు అవకాశం కల్పించడం వలన సామాజిక న్యాయం పాటించిన వారవుతారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేసి ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అవకాశాలు కల్పిస్తామని ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన కోసం చేస్తున్న కృషిలో భాగంగా నైనా నాలాంటి వారిని గుర్తించాలని మా గొంతును మా వేదనను చట్ట సభల్లో వినిపించే విధంగా అవకాశం కల్పించాలని పార్టీ పెద్దలను, మీడియా మిత్రులను, పార్టీ కార్య కర్తలను, నాయకులను, కుల సంఘాలు, మనస్ఫూర్తి గా సహకరించ వలసిందిగా కోరుతున్నానని అన్నారు .

# నిరుపేద వ్యవసాయ కార్మికులందరికీ 12 వేలు ఇవ్వాలి

**-లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలి**




మంథని, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27: నిరుపేద వ్యవసాయ కార్మికులందరికీ 12 వేలు ఇవ్వాలని, లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ అన్నారు. శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం పెద్దపెల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ అధ్యక్షతన ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉపాధి హామీ పథకం ద్వారా వంద రోజులు పూర్తిచేసిన కూలీలకు 12000 ఇస్తామని ప్రకటించడాన్ని వ్యవసాయ కార్మిక సంఘం ఖండిస్తుందని అన్నారు. ఈ పథకంలో కేవలం ఉపాధి కూలీల మాత్రమే తీసుకుంటామని అనడం సరికాదని అన్నారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేదలు వ్యవసాయ కార్మికులు 40 లక్షల మంది ఉంటే కేవలం 15 లక్షల మందికి మాత్రమే ఈ పథకం వర్దింపజేస్తామనడం నిరుపేదలను పథకానికి దూరం చేయడమేనని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని ఆధారంగా తీసుకుంటే మున్సిపాలిటీ పట్టణాల్లో ఉండే పేదలు ఈ పథకానికి దూరమైతారని అన్నారు. గ్రామ సభలు నిర్వహించి గ్రామాలలో భూమిలేని వారిని గుర్తించి వారికి భూమిలేని కార్డు ఇవ్వాలని సూచన చేశారు. ప్రభుత్వ నిబంధనలను సవరించి గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. ఇట్టి విషయంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని అర్హులైన నిరుపేదలకు పథకం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్,బి.ఎస్.పి నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్,దళిత ఐక్యవేదిక నాయకులు బూడిద తిరుపతి,విద్యార్థి సంఘం జేఏసీ నాయకుడు బెజ్జంకి దిగంబర్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏల్పుల సురేష్, డి.వై.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు గొరింకుల సురేష్,సామాజిక ఉద్యమ నాయకులు ఇరువురాల ప్రసాద,అంబేద్కర్ సంఘం నాయకులు జంజర్ల శ్రీనివాస్, నందు తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ కి ఘన నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు




సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27: భారతదేశ మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలుపుతూ సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తెలంగాణ భవన్ లో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సిరిసిల్ల మున్సిపల్ వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య సంతాపం తెలుపుతూ.. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు, మితభాషి, మేధావి, అజాత శత్రువని అన్నారు. 92ఏళ్ల మన్మోహన్ సింగ్ వృద్ధాప్య సమస్యలతో ఢిల్లీ ఎయిమ్స్ లో కన్నుమూశారు. మన్మోహన్ సింగ్ 1932, సెప్టెంబర్ 26న పంజాబ్ లో జన్మించారు. ఆర్థిక శాస్త్రవేత్తగా ప్రస్థానం ప్రారంభించిన ఆయన, 1991లో ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ ఆర్థిక వ్యూహాన్ని మారుస్తూ, దేశాన్ని గ్లోబల్ మార్కెట్‌లోకి చేర్చడంలో కీలక పాత్ర పోషించారు. 2004 నుంచి 2014 వరకూ, రెండు పదవీ కాలాల్లో భారత దేశ ప్రధానమంత్రిగా సేవలందించారు. ఐఎంఎఫ్, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ వంటి అంతర్జాతీయ స్థాయి బాధ్యతలను నిర్వహించిన అనంతరం, కేంద్ర ఆర్థిక మంత్రి ప్రధానమంత్రిగా పని చేశారు. ప్రధానమంత్రిగా తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల కలను సాకారం చేశారు. భారతదేశ మాజీ ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను అన్నారు.

# కోహెడ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఏసిపి వి. సతీష్

**కోహెడ. యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27:** పోలీస్ అధికారులు సిబ్బంది ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలి. గ్రామాలను తరచుగా వీపిఓ లు సందర్శించాలి. నిజాయితీగా విధులు నిర్వహించడం చాలా ముఖ్యం ప్రజల ధనమాన ప్రాణ రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలిప్రతి దరఖాస్తుదారులతో మర్యాదగా మాట్లాడాలని ఏసీపీ వి సతీష్ అన్నారు. శుక్రవారం నాడు అయన కోహెడ పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసారు. ఏసీపీ మాట్లాడుతూ అంకిత భావంతో విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు, నమోదవుతున్న కేసుల గురించి మరియు కేసుల పనితీరును పరిశీలించారు. దొంగతనాల నివారణ గురించి పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ సిబ్బంది తరచుగా కేడీలు డీసీలు సస్పెక్ట్ లను పై నిఘా ఉంచాలన్నారు, ప్రతిరోజు ఉదయం సాయంత్రం విసబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజు ఎన్ఫోర్స్మెంట్ విధులు నిర్వహించాలని, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరచుకొని నిఘా ఉంచాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న రికార్డ్స్ ను ఫైల్స్ ను పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా కేసులు డిస్పోజల్ చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ను వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని ఓపికగా వారి బాధలు విని సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ మనం పని చేసే చుట్టూ పరిసర ప్రాంతాలు ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. వివిధ కారణాలతో సీజ్ చేసిన వాహనాలను చట్ట ప్రకారం సంబంధిత బాధితులకు అప్పగించాలని తెలిపారు. కేటాయించిన విపిఓలు వారంలో మూడు నాలుగు సార్లు వార్డులను గ్రామాలను తప్పకుండా సందర్శించి ప్రజలతో సత్సంబంధాలు మెరుగు పరుచుకోవాలని సూచించారు. సిద్దిపేట పట్టణం కాబట్టి ప్రతి ఒక్కరూ యూనిఫాంలో విధులు నిర్వహించాలని తెలిపారు. రైతు బజార్ ఓల్డ్ బస్టాండ్ తదితర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే రెస్పాండ్ అయి సాధ్యమైనంత త్వరగా సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని సూచించారు. కేడీలు,డిసీలు,సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు. అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని తెలిపారు ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ప్రతిరోజు నిర్వహించాలన్నారు. ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సైబర్ నేరాలు, తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇసుక, పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, కోహెడ ఎస్ఐ అభిలాష్, ఏ ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకి బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది




కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27: విశ్వ విజ్ఞాన్ వెల్ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో డ్రగ్ ఫ్రీ కంట్రీలి ప్రోగ్రాం లో భాగంగా అవగాహన కరపత్రాలను, కమాన్ పూర్ మండల కేంద్రం షాపింగ్ ఏరియాలో పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపకులు మల్లారపు అరుణ్ కుమార్, వాలంటీర్ ఈగ వంశీ కృష్ణ కరపత్రాలను పంచిపెట్టారు. నేటి సమాజంలో జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే, చిన్న పిల్లలు కూడా మత్తు పదార్థాలకు బానిస అవుతూ భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారు. సిగరెట్ త్రాగడం వలన పిల్లల్లో కలిగే మార్పులు పట్ల వారిని గుర్తించి వారిని చిన్న పిల్లలుగా ఉన్నపుడే కౌన్సెలింగ్ ద్వారా మాన్పించే ప్రయత్నం చేయవచ్చు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి తాగే వారి సంఖ్య పెరుగుతుందని, దాని వలన పిల్లల్లో చిరాకు, ఏకాగ్రత లేకపోవడం, చిన్న విషయాలకి ఇతరుల మీద ఆధారపడటం, ప్రతి దానికీ డల్ గా అవడం, నిద్రలేమి, ఆందోళన, ఒక్కదగ్గర సరిగా ఉండకపోవడం, వీటిని భరించలేక మత్తుకు బానిస అవడం లాంటివి జరుగుతుంటాయని, పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరిస్తే మత్తు పదార్థాల వంటి వాటికి అలవాటు కాకుండా చూడవచ్చు అంటూ సొసైటీ వ్యవస్థాపకులు మల్లారపు అరుణ్ కుమార్ పేర్కొన్నారు.

# కేంద్రమంత్రి "అమిత్ షా" వెంటనే రాజీనామా చేయాలి

అదిలాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి "అమిత్ షా" తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఇచ్చోడలో ఆయా రాజకీయ పార్టీలు వివిధ దళిత గిరిజన బీసీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ర్యాలీలో వారు పాల్గొని మాట్లాడారు. నిర్మల్ బైపాస్ రోడ్డు నుండి అంబేద్కర్ చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌక్ లో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేశారు. రాజ్యాంగ వ్యతిరేక శక్తిగా బిజెపి వ్యవహరిస్తుందని 400 ఎంపీ సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేసే కుట్ర పన్నారని ఆయా పార్టీల నాయకుల ఆరోపించారు. అమిత్ షా పార్లమెంట్ లో మాట్లాడే స్వేచ్ఛ కూడా అంబేద్కర్ ఇచ్చాడని గుర్తుంచుకోవాలని అన్నారు. మరోసారి అంబేద్కర్ పై ఎవరైనా విమర్శ చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ ర్యాలీలో ఎస్ సి,ఎస్ టి,బిసి, మైనార్టీలతో పాటు అన్ని కులమతాలకు అతీతంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుమరం కోటేశ్వర్, ధర్మ సమాజ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్, ఇచ్చోడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిముద్ ఖాన్, నారాయణరెడ్డి ధర్మపాల్ , సాబేర్, పొనగంటి ఆశన్న అన్న లస్మన్న, దుబ్బాక చందు బొజ్జ రవి బొజ్జ లక్ష్మణ్ భత్తుల ఊషన్న, ముస్తాపా,కొత్తూరి లక్ష్మణ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఈ పాపానికి బాధ్యులు ఎవరు ?

## తలా పాపం తిలపిరికెడు !

- రోడ్డు ప్రమాదంలో ఐదు ఆవులు మృతి
- గంగాపురి సమీపంలో జరిగిన సంఘటన
- అందర్నీ కంటతడి పెట్టించిన వైనం
- ముక్కోటి దేవతా స్వరూపమే గోమాత
- గోవుల రక్షణకు చెర్యలేవి
- గోమాత ను రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉంది
- గోవులను వదులుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

మంథని, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27: ప్రత్యేక్ష దైవంగా పూజించపడే గోవుల సంరక్షణ విషయంలో ఇటు యజమానులు అటు ప్రభుత్వాలు నిర్లక్షంగా వ్యవహారిస్తుండడం గోవుల పాలిట శాపంగా మారింది. గురువారం తెల్లవారుజామున మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఐదు ఆవులు మృతి చెందాయి. ఈ సంఘటన చూసిన వారందరికీ కంటతడి పెట్టించింది. హృదయాన్ని కలిసి వేసే ఈ సంఘటనకు గో యజమానులు, మున్సిపల్ పాలకులు, వాహనదారుడు ముగ్గురుని బాధ్యులుగా "తలా పాపం తిల పిరికేడు" అన్న చందంగా ప్రజలు భావిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు అయ్యో పాపం అనే వారే తప్పితే కఠిన చర్యలు తీసుకోవడంలో సంబంధిత శాఖలు ముందుకు వెళ్లకపోవడం గో యజమానుల ఆగడాలకు ఊతమిచ్చినట్లు అవుతుంది. సమీప ప్రాంతంలోని సీసీ కెమెరాలు పరిశీలించి ఈ ప్రమాదానికి కారణమైన వాహనదారున్ని కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు. గోమాతను ఎంతో పవిత్రంగా భావించే (పూజించే) మన దేశంలో గోవులకు ఈ దుస్థితి నెలకొనడం శోచనీయం. గోవులు రోడ్ల పైన అన్నమో రామచంద్రా అంటూ పడిగాపులు గాస్తుండడం అందరినీ కలిచి వేస్తుంది. హొటల్ వద్ద, టీ కొట్టుల వద్ద, ఆసుపత్రుల వద్ద, ప్రయాణ ప్రాంగణాల వద్ద, ఎక్కడ భోజనాలు జరుగుతుంటే అక్కడ నడిరోడ్లపై పచార్లు కొడుతూ గోవులు కాలం వెలదీస్తున్నాయి. గోవుల యజమానులు ఉదయం పాలు పితుక్కుని దర్జాగా బయటికి వదిలి పెడుతున్నారు. వాటి సంరక్షణ పై ఎలాంటి బాధ్యత తీసుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా పేర్కొనవచ్చు. స్థానిక మున్సిపాలిటీ గ్రామపంచాయతీ వారు గోమాత యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వారు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు. బజార్ల పై గోవులు కనపడితే వాటిని బంజర్ దొడ్లలకు గాని లేదా గోశాలకు గాని తలిస్తే గో యజమానుల నిర్లక్ష్యాన్ని అరికట్టిన వారవుతారని మున్సిపల్ పాలకులు గ్రహించకపోవడం శోచనీయం. కొందరు మాత్రం గోవులను చేరదీసి వాటికి పౌష్టికాహారాన్ని అందిస్తుండడంతో అవి ఉదయాన్నే యజమాని ఇంటి నుండి సరాసరి వారి ఇంటి వద్దకు వచ్చి పుష్టిగా వారు పెట్టిన పదార్థాలలో ఆరగించి వెళుతున్నాయి. గోవులు ఘోషించిన నాడు మానవుని మొనగాడకే ప్రమాదం వాటిల్లే పరిస్థితులు ఏర్పడతాయని ప్రతి ఒక్కరూ గ్రహించాలి. నడిరోడ్లపై సంచరిస్తున్న గోవులను కొందరు దుర్మార్గులు వాటిని చంపుకో తినే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా గో వద కేంద్రాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గోవులు ప్రకృతికి ఒక వరం లాంటివి. సమాజంలో ఉన్న ధనవంతులు, రాజకీయ నాయకులు, చట్టం, న్యాయవ్యవస్థ వారి వారి పరిధిలో గో సంరక్షణపై త్రికరణ శుద్ధితో పనిచేస్తే గోవులు ఎదుర్కొంటున్న ఈ దుస్థితిని పూర్తిగా మార్చి వేయవచ్చని గోమాత ప్రేమికుల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గో సంరక్షణకై ఎన్ని చట్టాలు తీసుకువచ్చినా అవి కింది స్థాయిలో అమలు కాకపోవడం స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి దర్పణం పడుతుంది. ఇప్పటికైనా స్థానికంగా ఉన్న గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు గో సంరక్షణకై ప్రత్యేక చర్యలు చేపట్టి, గోమాత యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి చర్యలు చేపడితే తప్ప ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ప్రతినిత్యం చట్ట సభల్లో ఎన్నో చట్టాలు తీసుకువస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గోవుల సంరక్షణకై పగడ్బందీగా కట్టుతిట్టమైన చట్టాలు తీసుకువచ్చి గోవులను రక్షించాలనిప్రజలు కోరుతున్నారు.

కాంగ్రెస్‌లో కోమటిరెడ్డి బ్రదర్స్ అంటే ఓ బ్రాండ్. స్వపక్షంలో విపక్షంలా సొంత పార్టీ పైనే పోరాటాలు.. అనుకున్నది సాధించే మొండిపట్టు బ్రదర్స్ సొంతం. గతంలో కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి వెళ్లిన రాజగోపాల్‌రెడ్డి.. సార్వత్రిక ఎన్నికల సమయంలో మళ్లీ సొంతగూటికి వచ్చారు. ఆ టైమ్‌లో క్యాబినెట్‌లో చోటు ఇస్తామని అధిష్టానం నుంచి హామీ వచ్చిందని కోమటిరెడ్డి అనుచరులు ఎప్పటి నుంచో చెబుతున్న మాట. ఇక అప్పటి నుంచి పార్టీలో రాజగోపాల్ రెడ్డి ఎంతో చురుగ్గా పని చేశారు.మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ చేతికి తెలంగాణ అధికార పగ్గాలు వచ్చేశాయి. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రిగా కొలువుదీరారు. ఇటు రాజగోపాల్ రెడ్డికి కూడా బెర్త్ కన్ఫామ్ అవుతుందంటూ రాజగోపాల్ రెడ్డి అనుచరులు, అభిమానులు భావించారు. కానీ రాజగోపాల్ రెడ్డికి క్యాబినెట్‌లో బెర్త్ దక్కలేదు. దీంతో ఆయన స్పీడ్ తగ్గించారని కాంగ్రెస్ పార్టీలో ఇన్నర్ టాక్ రాజగోపాల్ రెడ్డి విదేశాల్లో ఉన్నారని.. అందుకే రాలేదని ఆయన అనుచరులు సమాధానమిచ్చారు.మొన్న జరిగిన ప్రజా పాలన విజయోత్సవాలకు కూడా రాజగోపాల్ రెడ్డి రాం రాం చెప్పేశారు. ఆ బహిరంగసభకు సీఎం రేవంత్ రెడ్డి వచ్చినా.. అటు వైపు రాజగోపాల్ రెడ్డి కన్నెత్తి కూడా చూడలేదట. తమ స్వగ్రామం నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లంలలో ఎత్తిపోతల పథకం ప్రాజెక్ట్ ప్రారంభోత్సవంలో రాజగోపాల్ రెడ్డి కాసేపు కనిపించారు తప్ప.. మళ్లీ సీఎం పర్యటనలో ఎక్కడా దర్శనమివ్వలేదని లోకల్ టాక్. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటంపై రాజకీయవర్గాల్లో చర్చకు దారితీసింది. పార్లమెంట్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధిష్టానంతో పాటు సీఎం రేవంత్ రెడ్డి కూడా మంత్రి పదవిపై రాజగోపాల్‌కి హామీ ఇచ్చారనే గాసిప్ లోకల్ పొలిటికల్ సర్కిళ్లలో వినిపిస్తోంది.భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ బాధ్యతను రెడ్డి క్యాబినెట్ బెర్త్ లేటవుతోందని లోకల్ టాక్. ఆ మంత్రి వల్లే మంత్రివర్గ విస్తరణ కూడా లేట్ అవుతుందని పార్టీ ఇన్‌సైడ్ వాయిస్. అయితే మంత్రిపదవి వచ్చేవరకు పార్టీకి దూరంగా ఉండాలని రాజగోపాల్ రెడ్డి డిసైడ్ అయ్యారట. హామీ నిలబెట్టుకోకుంటే పార్టీపై పోరాటానికి కూడా వెనుకాడేది లేదని రాజగోపాల్ తన అనుచరులతో చెప్పినట్లు సమాచారం.ఇదిలా ఉంటే రాజగోపాల్‌రెడ్డి మంత్రి పీఠానికి కొన్ని సమీకరణాలు కూడా అడ్డొస్తున్నాయి. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే.. సామాజికవర్గం కోటా మించిపోతుందట. ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా అదే జిల్లా నుంచి మంత్రిగా ఉన్నారు. దీంతో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి కష్టమేనని గాంధీభవన్ వర్గాల కథనం.అయితే, మంత్రి పదవి విషయంలో రాజగోపాల్ రెడ్డి బెట్టు దిగడం లేదు. ఇటు అధిష్టానం కూడా మంత్రివర్గ విస్తరణపై ఎటూ తేల్చడం లేదు.

మంథని పట్టణంలో డివైఎఫ్ఐ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డివైఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెంకల సురేష్ హాజరై మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణ కేంద్రంలో జనవరి 3,4 వ తేదీలలో జరగబోయే భారత ప్రజాతంత్ర యువజన సమైక్య( డివైఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ రాష్ట్ర కమిటీ సమావేశాలు రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రెండు రోజులపాటు చర్చించుకోవడం జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా 150 మందితో ఈ రాష్ట్ర కమిటీ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ సమావేశాల విజయవంతం కోసం మేధావులు, అభ్యుదయవాదులు, సామాజిక ఉద్యమకారులు ఆర్థికంగా మరియు హార్దికంగా తోడ్పడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అభిషేక్ , అక్షయ్, రవి ,మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## నాటి పాపాలు నేటికీ వెంటాడుతూనే ఉన్నాయ్

**ప్రకాశం, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27:** నాడు ముఖ్యమంత్రిగా జగన్ చేసిన పాపాలు నేటికీ రాష్ట్ర ప్రజలను వెంటాడుతూనే ఉన్నాయని మంత్రి బాల వీరాంజనేయ స్వామి విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ప్రజలపై నాడు విద్యుత్ భారాలు మోపి నేడు ఏమీ ఎరుగనట్టు ధర్నాలకు పిలుపునివ్వడం సిగ్గుచేటని మండిపడ్డారు. తాను పెంచిన చార్జీలపై తన పార్టీ శ్రేణులతోనే ధర్నాలు చేయించడం సైకో చర్య. ఏపీఈఆర్సీ అనుమతించిన దాని కన్నా రూ.19 వేల కోట్లు అదనంగా విద్యుత్ కొనుగోళ్లకు ఖర్చు చేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. యూనిట్ రూ.5 లకే వచ్చే విద్యుత్‌ను కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్‌లో రూ.8 నుంచి రూ.14 కు కొనుగోలు చేసింది జగన్ కాదా అని నిలదీశారు. జగన్ తన అవినీతిని ప్రజలపై సర్దుబాటు ఛార్జీల రూపంలో భారం మోపేందుకు నాడే ఏపీఈఆర్సీ అనుమతి కోరింది వాస్తవం కాదా అని అడిగారు. జగన్ అవినీతి, ధన దాహం వల్లే ప్రజలపై విద్యుత్ భారం పడిందన్నారు. ఇవ్వన్నీ తెలిసి కూడా దొంగే దొంగ అన్నట్టు జగన్ తీరు ఉందంటూ విమర్శలు గుప్పించారు. పవర్ చార్జీలు పెంచినందుకే జగన్‌కు ప్రజలు పవర్ పీకేశారన్న విషయం జగన్ తెలుసుకోవాల్నారు.. జగన్ ఇకనైనా ప్రజలను మోసం చేయడం మానుకొని వాస్తవాలు గ్రహించాలని మంత్రి బాల వీరాంజనేయ స్వామి హితవుపలికారు. జగన్‌ది తుగ్లక్ చర్యే: మంత్రి గొట్టిపాటి :కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదన జగన్ రెడ్డి హయాంలోనే జరిగిందని తెలిపారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే చార్జీలను పెంచాలని డిస్కంలు ఈఆర్సీని కోరాయన్నారు. 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన వైసీపీకి ధర్నా చేసే నైతిక హక్కు లేదని అన్నారు. జగన్ విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రతిపాదించి.. నేడు వాటిపై ధర్నాలు చేయడం తుగ్లక్ చర్య అంటూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శలు గుప్పించారు. వైసీపీ నిరసనలు... :కాగా.. కరెంట్ చార్జీల పెంపునకు నిరసగా ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ పోరుబాటకు దిగింది. విశాఖపట్నంలోని గురుద్వార్ జంక్షన్ నుంచి ఏపీఈపీడీసీఎల్ కార్యాలయం వరకు వైసీపీ నేతల పాదయాత్ర చేపట్టారు. మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్, వైసీపీ నేతలు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. అలాగే ఉమ్మడి కడప జిల్లాలో వైసీపీ నిరసన ర్యాలీలు చేపట్టింది. పులివెందుల్లో ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా వైసీపీ నేతలు ర్యాలీలు నిర్వహించారు.

# కనీస 'మద్దతు' అవసరం



మాటల్లో ఊరేగించి, చేతల్లో ఉరి బిగించే మోసకారి విధానాలతో అన్నదాతల ఉసురు పోసుకోవటం పాలకులకు పరిపాటిగా మారింది. రైతు దేశానికి వెన్నెముక అంటూ ఉపన్యాసాలు ఊదరగొట్టే ప్రభుత్వాలు ఆ వెన్నెముకను కర్కశంగా విరిచేసే చేతలకు తెగిస్తున్నాయి. చేసినశ్రమకు, ఉత్పత్తికి కనీసంలో కనీసంగా ఖరీదు కట్టటం అనేది ఒక సాధారణ న్యాయం. కానీ,ఈ సాధారణ న్యాయం దశాబ్దా ల తరబడి రైతులకు అందటం లేదు. పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్న అంశానికి చట్టబద్ధత కల్పించటం ఇంకా ఎండమావిగానే ఉంది. కేంద్రంలోని బిజెపి తాను అమలు చేస్తామని అనేకసార్లు వల్లించిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి తదితర 11 డిమాండ్లతో ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల ఆందోళన కొనసాగుతోంది. రైతు నాయకుడు జగ్జిత్‌సింగ్ దల్లేవాల్ నవంబరు 26వ తేదీన నిరాహార దీక్ష చేపట్టి నెలరోజులు గడిచిపోయినా కేంద్రప్రభుత్వ పెద్దల్లో కనీస చలనం లేకపోవటం శోచనీయం. ఎండనక వాననక ఆరుగాలం చెమటోడ్చి కష్టించే అన్నదాతలకు ప్రకృతి వైపరీత్యాలతో ఎదురయ్యే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. వాటికి అదనంగా దళారుల మోసాలు, మార్కెట్ ధర పతనాలు, రవాణా భారాలూ చేరి, కష్టాలూ కన్నీళ్లే దిగుబడులుగా వ్యవసాయాన్ని వ్యయభరితంగా మార్చేశాయి. ఈ దుర్భర స్థితి నుంచి రైతును రక్షించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కష్టాలను మరింత పెంచు తున్నాయి తప్ప, భరోసాగా నిలవటం లేదు. దరిమిలా దేశంలో గత మూడు దశాబ్దాల్లో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఇటీవల సుప్రీంకోర్టు తనకందిన అధికారిక నివేదిక నుంచి పేర్కొంది. నివేదికలకెక్కని చావులను కూడా పరిగణనలోకి తీసుకుంటే ఈ ఆత్మహత్యల లెక్క ఏడు లక్షలకు పైబడే ఉంటుందని పరిశీలకుల అంచనా. వ్యవసాయమొక ప్రధాన జీవన రంగంగా సాగుతున్న దేశంలో రైతుల పరిస్థితి ఇంత దుర్భరంగా ఉండడం చాలా బాధాకరం. కేంద్ర ప్రభుత్వం రైతుల కష్టాలను తీర్చకపోగా ఎరువుల ధరలను పెంచి, సహకార వ్యవస్థలను, మార్కెట్టు యార్డులను నిర్వీర్యపర్చి మరిన్ని ఇక్కట్లను జోడించింది.వ్యవసాయరంగం సంక్షోభం నుంచి బయటపడటానికి గతంలో స్వామినాథన్ కమిషన్ కొన్ని సిఫార్సులు చేసింది. పంటలకు మద్దతు ధర (సి2 ం 50 శాతం)ను ఇవ్వాలని, సింగిల్ యూనిట్ ప్రాతిపదికన పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని, రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని, మార్కెట్ సదుపాయాలు పెంచాలని సూచనలు చేసింది. దశాబ్దం క్రితం వరకూ అధికారంలోకి రాక ముందు బిజెపి బలంగా వినిపించిన ఎన్నికల వాగ్దానాల్లో ఇవన్నీ ఉన్నాయి. గద్దెనెక్కాక ఆ హామీలను ఆవలకు విసిరేసి, రైతులకు పంగనామాలు పెట్టే పనికి సమాయత్తమైంది! ఉన్న రాయితీలను తీసేసి, మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి, కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే దుస్సాహసానికి ఒడిగట్టిం ది. వాటిని వెనక్కి కొట్టటానికి లక్షలాదిమంది రైతులు నెలల తరబడి, ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక పోరాటం చేశారు. తప్పని పరిస్థితుల్లో మోడీ క్షమాపణలు చెప్పి, ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ, ఆ తరువాత ఈ మూడేళ్లలో రైతులను ఉద్ధరించే చర్య ఒక్కటంటే ఒక్కటీ చేపట్టలేదు. ఏడాదికి మూడు విడతలుగా విదిల్చే రూ.6 వేల సహాయాన్నే గొప్ప ఉపకారంగా మోడీ పరివారం చెప్పుకుంటోంది.ఇలాంటి అరకొర విదిలింపులతో దేశ వ్యవసాయ రంగానికి ఒరిగేది ఏమీ ఉండదు. రైతు సమస్యలపై అధ్యయనం చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవల విడుదల నివేదిక కూడా దీనినే స్పష్టం చేస్తోంది. కనీస మద్దతు ధరకు గ్యారంటీ, రుణమాఫీ, పిఎం కిసాన్ నిధుల రెట్టింపు, బడ్జెట్లో వ్యవసాయరంగ వాటా పెంపు వంటి ప్రతిపాదనలు చేసింది. మోడీ ప్రభుత్వం తాను చెప్పుకుంటున్నట్టు రైతులకు ఇప్పటికే చాలా మేళ్లు చేసివుంటే- కొత్తగా ఈ ప్రతిపాదనలు ఎందుకు? రైతాంగం పట్ల కత్తి కట్టినట్టు వ్యవహరించే ధోరణికి బిజెపి ప్రభుత్వం ఇకనైనా స్వస్తి పలకాలి. రైతుల న్యాయమైన డిమాండ్లను తక్షణం నెరవేర్చాలి. భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే ఉదారవాద ఆర్థిక విధానాలను విడనాడాలి. రైతు నిశ్చింతగా ఉండటానికి, వ్యవసాయరంగం నిలబడటానికి ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలి.

# మన్మోహన్‌సింగ్ హయాంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

### రాష్ట్ర సాధనలో మన్మోహన్ సానుకూల అడుగులు

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27:** మంచి మనసున్న నాయకుడుగా పేరున్న మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కూడా అదే విధానాన్ని పాటించారు. ఎప్పటి నుంచో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణలో జరుగుతున్న బలిదానాలు, ఉద్యమాలను చూసిన ఆయన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సానుకూలంగా వ్యవహరించారు. జరిగిన ఆరవై ఏండ్ల సుదీర్ఘ పోరాటానికి మన్మోహనుడి ప్రభుత్వంలోనే ముగింపు లభించింది. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలోనే నెరవేరింది. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ డిసెంబర్ 9 ప్రకటన వెలువడింది. 1971లో తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తామని మాటతప్పిన కాంగ్రెస్ తప్పును 2014లో సరిదిద్ది, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు బాటలు వేసిన ఘనత ఆయనకు దక్కుతుంది. తన ప్రభుత్వానికి పూర్తిస్థాయి మెజార్టీ లేకున్నా అత్యంత వ్యూహాత్మకంగా తెలంగాణ బిల్లును ఉభయసభల్లో గట్టెక్కించారు. తెలంగాణ ఏర్పాటును కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆంధ్ర నేతలు, ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. కేంద్ర కేబినెట్‌లో ఉన్న ఏపీ నేతలు రాజీమానా చేస్తామని బెదిరించారు. అయినప్పటికీ మన్మోహన్ సింగ్ వెనక్కి తగ్గలేదు. పార్లమెంటులో రచ్చజరిగినా ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు పాస్ చేయించేందుకు మన్మోహన్ సింగ్ కీలక భూమిక పోషించారన్నారు అప్పటి కేంద్రహోంమంత్రి షిండే అన్నారు. ఇక అధికారం కోల్పోయాక కూడా విభజన సమస్యల పరిష్కారానికి మన్మోహన్ డిమాండ్ చేశారు. విభజన హామీలన్నింటిని నెరవేర్చాలన్నారు. ఇక, దశాబ్దాల పాటు తెలంగాణపై కొనసాగిన అణచివేత, ఆర్థిక దోపిడీ, సామాజిక, సాంస్కృతిక వివక్ష తెలిసిన అతికొద్ది మంది జాతీయ నాయకుల్లో మన్మోహన్‌సింగ్ ముందు వరుసలో ఉంటారు. తెలంగాణ ఆకాంక్షలను, రాష్ట్రం ఆవిర్భవించకపోతే జరిగే అనర్థాలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ పూసగుచ్చినట్టు వివరిస్తే అర్థం చేసుకున్న మనసున్న పాలకుడు మన్మోహన్ సింగ్. త్రిమూర్తుల కూర్పు.. డిసెంబర్ 9 ప్రకటన తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తామని యూపీఏ ప్రభుత్వం డిసెంబర్ 9న చేసిన ప్రకటనను త్రిమూర్తుల కూర్పుగా చెప్పుంటారు. ప్రకటన చేసింది నాటి హోంమంత్రి చిదంబరమే అయినా.. కేసీఆర్‌కు, మన్మోహన్ సింగ్‌కు మధ్య వారధిగా జయశంకర్ సార్ ఉన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు మద్దతు కూడగట్టడంలో కేసీఆర్‌కు మన్మోహన్ సింగ్ సూచనలు చేశారు.

### మాజీ ప్రధాని దివంగత మన్మోహన్ సింగ్ కు బద్వేల్ లో వైసిపి నాయకుల ఘన నివాళి

**బద్వేలు యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27:** నిరాడంబరమైన మూలాల నుండి ఎదిగి గొప్ప ఆర్థిక వేతగా ఇది ఆర్థిక మంత్రిగా సహోబి వేదం ప్రభుత్వ పదవులలో పనిచేసే సంవత్సరాలుగా మన దేశ ఆర్థిక విధానంపై బలమైన ముద్ర వేసుకున్న ఆర్థిక సంస్కర్త మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణానికి చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ. నివాళులర్పించిన జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి ,ఎమ్మెల్సీ డిసీ గోవింద్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ , నియోజకవర్గ యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి నియోజకవర్గం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోరాడితేనే కార్మికుల సమస్యలు పరిష్కారం

### రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి





**రామగుండం, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 27:** గోదావరిఖని 1-3 ఇంక్లైన్ పిట్ కార్యదర్శి దాసరి సురేష్ అధ్యక్షతన ద్వారా సమావేశం జరిగింది, ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజా రెడ్డి మాట్లాడుతూ, సింగరేణి చరిత్రలో పోరాటం చేయకుండా ఏ హక్కు రాలేదని పోరాటం తోటే అనేక హక్కులు సాధించబడ్డాయని ఈరోజు కొంతమంది చేస్తున్న గ్లోబల్ ప్రచారం పోరాట చరిత్రకు విరుద్ధంగా ఉందన్నారు, మేం పోరాడితేనే హక్కులు వచ్చాయని చెప్తున్న గుర్తింపు సంఘ నాయకులు ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో పెట్టిన సింగరేణి కార్మికుల సొంతింటి పథకం అమలుపై ఎందుకు పోరాటం చేయడం లేదని విమర్శించారు, పైగా సిఐటియు పోరాటం చేస్తే వస్తుందా అని చెప్తున్నా గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు ఎన్నికల సమయంలో మేము గెలిస్తే సొంతింటి పథకం అమలు చేస్తామని కార్మికులకు చెప్పిన విషయం నిజం కాదా, అంటే కార్మిక సమస్యలు మీకు పట్టింపు లేదా రాజకీయ నాయకుల లెక్క ఓట్ల రాజకీయం చేయడమే విధానమా అని హెచ్చరించారు, సింగరేణి కార్మికుల సమస్యలపై నిత్యం పోరాటం చేయడమే సిఐటియు లక్ష్యం సింగరేణి కార్మికులకు సొంతిల్లు సాధించేవరకు పోరాటం ఆపేది లేదని, ఈ పోరాటంలో కార్మికులందరూ కలిసి వస్తున్నారు కార్మిక సంఘాలుగా మీరు కూడా మాతోటే కలిసి రండి సమస్య త్వరగా పరిష్కారమయ్యే అవకాశం ఉందని చెప్పారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా కార్మికులకు సొంతింటి పథకం అమలు వాగ్దానం నిలబెట్టుకోవాలంటే అసెంబ్లీలో కోల్ బెల్ట్ ఎంఎల్ఏలు సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేస్తాను అని తీర్మానం చేయాలని సందర్భంగా డిమాండ్ చేశారు.అనంతరం గని మేనేజర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు, కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మేదరి సారయ్య, అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి రాజమౌళి, మండే శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు తోట నరహరి రావు, సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి, ఏ శంకరన్న, దాసరి సురేష్, ఈదుల సాగర్, పెద్దపల్లి శశికిరణ్, శ్రావణ్ కుమార్, నీలి రాజయ్య, జనార్ధన్, ప్రవీణ్ కుమార్, జి జనార్దన్ రెడ్డి, కొమురయ్య, సందీప్, రామకృష్ణ రెడ్డి, నగేష్, బి రాజు, పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరయ్యారు.



భారత్-ఆస్ట్రేలియా మధ్య మెల్ బోర్న్ లో జరుగుతున్న నాలుగో టెస్టులో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య మాటల యుద్ధం, బాహాబాహీ సాగుతున్నాయి. అదే సమయంలో ప్రత్యర్థి ఆటగాళ్ల ఏకాగ్రత దెబ్బతీసేందుకు ఏ చిన్న అవకాశం వచ్చినా కంగారూలు వదిలిపెట్టడం లేదు. ఇలాంటిదే ఓ ఘటన ఇవాళ మెల్ బోర్న్ టెస్టు రెండో రోజు చోటు చేసుకుంది. ఇవాళ ఆసీస్ తొలి ఇన్నింగ్స్ ముగిశాక భారత్ బ్యాటింగ్ ప్రారంభించి ఆరంభంలో వికెట్లు కోల్పోయింది. అయితే కోహ్లీ-జైశ్వాల్ ఆదుకున్నారు. విరాట్ కోహ్లీ-యశస్వీ జైశ్వాల్ ఇద్దరూ ఆసీస్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ పరుగులు రాబట్టారు. ఈ క్రమంలో జైశ్వాల్ కాస్త దూకుడుగా ఆడినా విరాట్ ఆచితూచి షాట్లు కొట్టాడు. ఈ క్రమంలోనే వీరి భాగస్వామ్యాన్ని విడదీసేందుకు ఆసీస్ కెప్టెన్ కమ్మిన్స్ పదే పదే బౌలర్లను కూడా మార్చాడు.అయినా ఫలితం లేని సమయంలో ఆసీస్ యువ ఓపెనర్ శామ్ కోన్ స్టాస్ రంగంలోకి దిగాడు. అయితే బౌలింగ్ చేయకుండా ఫీల్డింగ్ చేస్తున్న కోన్ స్టాస్ భారత ఆటగాళ్ల ఏకాగ్రత దెబ్బతీసే పని చేశాడు. విరాట్ కోహ్లీ-యశస్వీ జైస్వాల్ జోడీ ఏకాగ్రత దెబ్బతీయకపోతే వికెట్ పడదని భావించిన శామ్ కోన్ స్టాస్ .. ప్రేక్షకుల గ్యాలరీకి దగ్గరగా ఫీల్టింగ్ చేస్తూ వారిని రెచ్చగొట్టాడు. నినాదాలు చేస్తూ చప్పట్లు చరిచేలా వారిని ప్రోత్సహించాడు. దీంతో ప్రేక్షకులు కూడా కోన్ స్టాస్ సూచించిన విధంగా చేతులు విసురుతూ, చప్పట్లో చరుస్తూ నినాదాలు చేశారు. కాసేపు ఇదే పరిస్థితి కొనసాగింది. ఆ తర్వాత జైశ్వాల్ అనూహ్యంగా రనౌట్ కాగా.. అనంతరం కోహ్లీ కూడా బోలాండ్ కు చిక్కాడు. ఇదంతా చూస్తున్న వారికి మాత్రం ఆసీస్ మైండ్ గేమ్ ను జట్టులోకి కొత్తగా వచ్చిన కోన్ స్టాస్ త్వరగానే వంట బట్టించుకున్నాడుగా అనిపించింది.

# అదరగొట్టిన భారత మహిళలు

### ఆఖరి వన్డేలో 5 వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ

### విండీస్?తో వన్డే సిరీస్ క్లీన్ స్వీప్

సొంతగడ్డపై భారత మహిళల క్రికెట్ టీమ్ జోరు కొనసాగుతోంది. వెస్టిండీస్‌తో ఇప్పటికే టీ20 సిరీస్ కైవసం చేసుకున్న భారత్.. తాజాగా మూడు వన్డేల సిరీస్‌ను క్లీన్ స్వీప్



చేసింది. శుక్రవారం జరిగిన ఆఖరి వన్డేలో టీమిండియా ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీప్తి శర్మ(48 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 39 నాటౌట్, 6/31) ఆల్ రౌండ్ ప్రదర్శనతో భారత విజయంలో కీలక పాత్ర పోషించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 28.2 ఓవర్లలో 162 పరుగులకు కుప్పకూలింది. ఆ జట్టులో చిన్నెల్లె హెన్రీ(72 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 61) హాఫ్ సెంచరీతో రాణించగా.. కాంప్‌బెల్(62 బంతుల్లో 7 ఫోర్లతో 46) పర్వాలేదనిపించింది. భారత బౌలర్లలో రేణుకా సింగ్(4/29), దీప్తి శర్మ(6/31) విండీస్ పతనాన్ని శాసించారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన భారత్ 28.2 ఓవర్లలో 5 వికెట్లకు 167 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. టాప్-3 బ్యాటర్లు స్మృతి మంధాన(4), ప్రతికా రవల్(18), హర్లీన్ డియోల్(1) విఫలమైనా.. హర్మన్‌ప్రీత్ కౌర్(22 బంతుల్లో 7 ఫోర్లతో 32), జెమీమా రోడ్రిగ్స్(45 బంతుల్లో ఫోర్‌తో 29), రిచా ఘోష్(11 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 23 నాటౌట్), దీప్తి శర్మ రాణించారు. వెస్టిండీస్ బౌలర్లలో డియాంద్రా డాటిన్, అలెన్, హీలీ మాథ్యూస్, కరిష్మా రామ్‌హరక్ తలో వికెట్ తీసారు. రిచా ఘోష్ వరుస సిక్సర్లతో విజయ లాంఛనాన్ని పూర్తి చేయడం గమనార్హం. తొలి వన్డేలో 60 పరుగుల తేడాతో గెలిచిన భారత్.. రెండో వన్డేలో 211 పరుగుల తేడాతో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అంతకుముందు జరిగిన మూడు టీ20ల సిరీస్‌ను భారత్ 2-1తో కైవసం చేసుకుంది. తొలి టీ20లో 49 పరుగులతో గెలిచిన టీమిండియా.. రెండో టీ20లో 9 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. మూడో టీ20లో 60 పరుగుల తేడాతో విజయం సాధించింది.




పడగొట్టారు. రెండో రోజు తొలి సెషన్?లోనే టీమ్ఇండియా మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించింది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (82 పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించినా, కెప్టెన్ రోహిత్ శర్మ (3) మరోసారి తడబడ్డాడు. కేఎల్ రాహుల్ (24) కాసేపు ఆకట్టుకున్నా ఇన్నింగ్స్?ను భారీ స్కోర్?గా మలచలేకపోయాడు. అయితే జైస్వాల్- విరాట్ మాత్రం క్రీజులో కుదురుకుపోయారు. వీరిద్దరూ ఆసీస్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. మూడో వికెట్?కు ఈ జోడీ 102 పరుగులు జోడించింది. దీంతో భారత్ రెండు వికెట్ల నష్టానికే 150 పరుగుల మార్క్ అందుకుంది. కానీ, అక్కడే కథ మలుపు తిరిగింది. 41వ ఓవర్లో జైస్వాల్ రనౌట్ అయ్యాడు. దీంతో సెంచరీ భాగస్వామ్యం బ్రేక్ అయ్యింది. కొద్దిసేపటికే క్రీజులో పాతుకుపోయిన విరాట్ కూడా ఔటయ్యాడు. తర్వాత వరుస వికెట్లు పడుతున్న క్రమంలో నైట్?వాచ్?మెన్?గా ఆకాశ్ దీప్? (0)ను బరిలో దింపినా అతడు కూడా పెవిలియన్ చేరాడు. దీంతో టీమ్ఇండియా 6 పరుగుల వ్యవధిలో ఐదు వికెట్లు కోల్పోయింది. అంతకుముందు 311/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 474 పరుగుల భారీ స్కోర్ చేసింది. స్టీవ్ స్మిత్(197 బంతుల్లో 13 ఫోర్లు, 3 సిక్స్‌లతో 140) భారీ శతకంతో చెలరేగగా..సామ్ కోన్‌స్టాస్(65 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 60), ఉస్మాన్ ఖవాజా(121 బంతుల్లో 6 ఫోర్లతో 57), మార్నస్ లబుషేన్(145 బంతుల్లో 7 ఫోర్లతో 72)హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా నాలుగు వికెట్లు తీయగా, రవీంద్ర జడేజా మూడు వికెట్లు పడగొట్టాడు. ఆకాశ్ దీప్‌కు రెండు వికెట్లు దక్కగా.. వాషింగ్టన్ సుందర్ ఒక వికెట్ తీసాడు. మహమ్మద్ సిరాజ్ ఒక్క వికెట్ కూడా తీయలేదు. కానీ ధారళంగా పరుగులిచ్చుకున్నాడు. 23 ఓవర్లు బౌలింగ్ చేసిన సిరాజ్ 5.30 ఎకానమీతో 122 పరుగులిచ్చుకున్నాడు. అతని కెరీర్‌లోనే ఇది అత్యంత చెత్త రికార్డ్. సిరాజ్ వైఫల్యం ఆసీస్‌కు కలిసొచ్చింది. 311/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఆసీస్.. స్మిత్ సెంచరీతో తమ ఆధిపత్యం కొనసాగించింది. 68 పరుగుల వ్యక్తిగత ఓవర్‌నైట్ స్కోర్‌తో బరిలోకి దిగిన స్మిత్.. 167 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. అతనికి మరో ఎండ్‌లో కెప్టెన్ ప్యాట్ కమిన్స్ సహకారం అందించాడు. ఈ ఇద్దరూ భారత బౌలర్లను చెడుగుడు ఆడారు. వీలు చిక్కిన బంతిని బౌండరీకి తరలించారు. తొలి సెషన్ చివర్లో హాఫ్ సెంచరీకి చేరువైన ప్యాట్ కమిన్స్(49)ను జడేజా.. నితీష్ కుమార్ రెడ్డి స్టన్నింగ్ క్యాచ్‌తో పెవిలియన్ చేర్చాడు. దాంతో ఏడో వికెట్‌కు నమోదైన 112 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి మిచెల్ స్టార్క్ రాగా.. మరో వికెట్ పడకుండా స్మిత్ జాగ్రత్తగా ఆడాడు. దాంతో ఆసీస్ 454/7 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్ ఆరంభంలోనే మిచెల్ స్టార్క్(15)ను జడేజా క్లీన్ బౌల్డ్ చేయగా.. ఆ మరుసటి ఓవర్‌లోనే స్టీవ్ స్మిత్ విచిత్రకర రీతిలో పెవిలియన్ చేరాడు. కాగా ఆకాశ్ దీప్ బౌలింగ్‌లో స్టెప్ ఔటై స్మిత్ ఆఫ్ సైడ్ ఆడే ప్రయత్నం చేశాడు. కానీ బ్యాట్ ఎడ్జ్ తాకిన బంతి అతని ప్యాడ్స్‌ను తాకి మెల్లిగా లెగ్ స్టంప్ బెయిల్‌ను కిందపడేసింది. నిస్సహాయంగా స్మిత్ చూస్తూ నిలబడిపోయాడు. నిరాశగా పెవిలియన్ చేరాడు. అసాధారణ బ్యాటింగ్ చేసిన స్టీవ్ స్మిత్‌కు మెల్ బోర్న్ ప్రేక్షకులు స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కూడా స్మిత్‌ను అభినందించాడు. స్కాట్ బోలాండ్, నాథన్ లయన్ కాసేపు భారత బౌలర్లను విసిగించారు. జడేజా, సిరాజ్ బౌలర్లను ధీటుగా ఎదుర్కొన్నారు. దాంతో రోహిత్ బుమ్రాను రంగంలోకి దింపగా అతను నాథన్ లయన్‌ను ఎల్బీగా పెవిలియన్ చేర్చి ఆసీస్ ఇన్నింగ్స్ తెరదించాడు.

# రోహిత్ శర్మ కెప్టెన్సీ, గంభీర్ వ్యూహాలు సరిగ్గా లేవు

### నాలుగో టెస్ట్‌లో టీమిండియా బౌలర్లు తేలిపోయారు

### వాషింగ్టన్ సుందర్ తుది జట్టులోకి ఎందుకు?

### భారత బౌలింగ్ ప్రదర్శనపై రవి శాస్త్రి అసంతృప్తి



టీమిండియా మేనేజ్‌మెంట్ నిర్ణయాలపై మాజీ హెడ్ కోచ్, కామెంటేటర్ రవి శాస్త్రి ఆగ్రహం వ్యక్తం చేశాడు. రోహిత్ శర్మ కెప్టెన్సీ, గంభీర్ వ్యూహాలు సరిగ్గా లేవని విమర్శించాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో మెల్ బోర్న్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్‌లో టీమిండియా బౌలర్లు తేలిపోయారు. దాంతో ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 474 పరుగుల భారీ స్కోర్ చేసింది. స్టీవ్ స్మిత్(197 బంతుల్లో 13 ఫోర్లు, 3 సిక్స్‌లతో 140) భారీ శతకంతో చెలరేగగా..సామ్ కోన్‌స్టాస్(65 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 60), ఉస్మాన్ ఖవాజా(121 బంతుల్లో 6 ఫోర్లతో 57), మార్నస్ లబుషేన్(145 బంతుల్లో 7 ఫోర్లతో 72)హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా నాలుగు వికెట్లు తీయగా, రవీంద్ర జడేజా మూడు వికెట్లు పడగొట్టాడు. ఆకాశ్ దీప్‌కు రెండు వికెట్లు దక్కగా.. వాషింగ్టన్ సుందర్ ఒక వికెట్ తీసాడు. మహమ్మద్ సిరాజ్ ఒక్క వికెట్ కూడా తీయలేదు. ఈ మ్యాచ్‌కు కామెంటేటర్‌గా వ్యవహరిస్తున్న రవి శాస్త్రి.. బ్రేక్ సమయంలో భారత బౌలింగ్ ప్రదర్శనపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఎక్స్‌ట్రా స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్‌తో బౌలింగ్ చేయించకపోవడాన్ని తప్పుబట్టాడు. రోహిత్ శర్మ కెప్టెన్సీ.. గంభీర్ వ్యూహాలు చెత్తగా ఉన్నాయని ఘాటుగా విమర్శించాడు. నమ్మకం లేనప్పుడు వాషింగ్టన్ సుందర్‌ను తుది జట్టులోకి ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించాడు.'భారత బౌలింగ్ చెత్తగా ఉంది. టీమిండియా మేనేజ్‌మెంట్ వద్ద సరైన వ్యూహాలు లేవు. స్పిన్నర్లను వాడుకోవాల్సిన రీతిలో ఉపయోగించలేదు. జడేజా బంతి అందుకునే ముందు 40 ఓవర్ల గ్యాప్ ఉంది. వాషింగ్టన్ సుందర్ తొలి ఓవర్ వేసేందుకు కూడా చాలా సమయం పట్టింది. మరి ఎందుకు ఇద్దరు స్పిన్నర్లను తీసుకున్నారు. వారిపై నమ్మకం లేనప్పుడు వారిని తుది జట్టులోకి తీసుకోవడం ఎందుకు?'అని రవి శాస్త్రి ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ మ్యాచ్‌లో రవీంద్ర జడేజా 23 ఓవర్లు బౌలింగ్ చేసి మూడు వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్ 15 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసి ఓ వికెట్ మాత్రమే తీసాడు



## హరిహరవీరమల్లు గురించి కొన్ని ఆసక్తికర విషయాలు..!



టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి హరిహరవీరమల్లు. జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి నెట్టింట కొన్ని ఆసక్తికర విషయాలు రౌండప్ చేస్తున్నాయి. తాజా టాక్ ప్రకారం మచిలీపట్నం పోర్ట్ ఫైట్‌తో పవన్ కల్యాణ్ గ్రాండ్ ఎంట్రీ ఉండబోతుందట. అంతేకాదు క్లైమాక్స్‌లో వచ్చే రెడ్ డ్రెస్ ఫైట్‌ను 42 రోజులపాటు చిత్రీకరించినట్టు ఇన్‌సైడ్ టాక్. ఇంట్రో సాంగ్, టైగర్ ఫైట్, మహల్ యాక్షన్ పార్ట్, కుస్తీ ఫైట్ సీన్, చార్మినార్ యాక్షన్ సన్నివేశాలు, ప్రీ ఇంటర్వెల్, ఇంటర్వెల్ భారీ యాక్షన్ సీక్వెన్స్, క్లైమాక్స్ వార్ సీన్.. ఇలా మూవీ లవర్స్‌ను ఊపిరాడకుండా చేసే గూస్‌బంప్స్ తెప్పించే ఎలిమెంట్స్ ఉండబోతున్నాయన్న వార్త ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తూ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. క్లైమాక్స్ చివరలో 8 నిమిషాలపాటు వచ్చే సీక్వెన్స్ వీఎఫ్ఎక్స్ పార్ట్ కోసం ఏకంగా రూ. 15 కోట్లు ఖర్చుపెడుతున్నారని వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. మరి ఇదే నిజమైతే పవన్ కల్యాణ్ అభిమానులకు పండగే అని చెప్పొచ్చు. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్న ఈ మూవీ రెండు పార్టులుగా రానుంది. పార్ట్ 1ను మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్.




## పాపులర్ డిజిటల్ ప్లాట్‌ఫాంలో మోహన్‌లాల్ బరోజ్..!



మలయాళ స్టార్ హీరో మోహన్‌లాల్ కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే క్రేజీ ఎలా ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ స్టార్ యాక్టర్ నటించిన మలయాళ ఫాంటసీ సినిమా బరోజ్. మోహన్‌లాల్ స్వీయదర్శకత్వంలో వచ్చిన ఈ మూవీ క్రిస్మస్ కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలై.. మిక్స్‌డ్ రెస్పాన్స్ రాబట్టుకుంది. కాగా థియేటర్లలో స్క్రీనింగ్ అవుతున్న ఈ చిత్రం ఇక ఓటీటీలో సందడి చేసే ప్లాట్‌ఫాం అప్‌డేట్ కూడా వచ్చేసింది. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ప్రీమియర్ కానుంది. ఈ డిజిటల్ ప్లాట్‌ఫాం భారీ మొత్తానికి స్ట్రీమింగ్ రైట్స్ కొనుగోలు చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. అయితే బరోజ్ ఓటీటీలోకి వచ్చేందుకు మరికొంత సమయం పట్టనుంది. అప్పటిదాకా బిగ్ స్క్రీన్స్‌పై చూసి ఎంజాయ్ చేయండి. బరోజ్: గార్డియన్ ఆఫ్ డిగామాస్ ట్రెజర్ నవల ఆధారంగా వచ్చిన ఈ చిత్రానికి జిజో పున్నూస్ కథ, స్క్రీన్ ప్లే సమకూర్చాడు. ఈ మూవీని ఆశీర్వాద్ సినిమాస్ బ్యానర్‌పై ఆంటోనీ పెరంబవూరు తెరకెక్కించారు. ఆ డిగామా బంగ్లాలోపల ఎవరికీ కనిపించని భూతం ఉందంటూ ఓ చిన్నారి వాయిస్ ఓవర్‌తో మొదలైన ట్రైలర్‌లో వందల సంవత్సరాలుగా నిధులు కాపాడుకుంటూ వస్తోన్న భూతం. మిగితా వారి కోసం కార్చే కన్నీరు కంటే మహత్తరమైన నిధి ఈ లోకంలో మరేది లేదంటూ క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు మోహన్ లాల్.

## నవీన్ పొలిశెట్టి ఈజ్ బ్యాక్..




నవీన్ పోలిశెట్టి, తెలుగు ప్రేక్షకులకు గట్టి పరిచయమున్న హీరో. టాలీవుడ్‌లో తన ప్రత్యేక స్థానం ఏర్పరుచుకున్న ఈ యువ హీరో, తాజాగా ప్రేక్షకుల ముందుకు 'అనగనగా ఒకరాజు' సినిమాతో రాబోతున్నాడు. ఈ సినిమాకు టాలీవుడ్ డైరెక్టర్ కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల నవీన్, "జాతిరత్నాలు" చిత్రంతో తెలుగు ప్రేక్షకుల మనసులను గెలుచుకున్నాడు. ఈ సినిమాతో అతను హీరోగా ఎదిగిన తర్వాత, వరుస సినిమాలతో అభిమానుల ముందుకు వచ్చాడు. "మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి" సినిమాతో కూడా మంచి స్పందన అందుకున్న నవీన్, ఇప్పుడు "అనగనగా ఒకరాజు" సినిమాతో మరో సూపర్ హిట్ అందించాలనుకుంటున్నాడు. ఈ చిత్రంలో టాలీవుడ్ ప్రముఖ హీరోయిన్ మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుంది. "అనగనగా ఒకరాజు" సినిమా గురించి చాలా కాలంగా ఎలాంటి అప్డేట్ రాలేదు. కానీ తాజాగా, చిత్రయూనిట్ టీజర్‌ను విడుదల చేసింది. ఈ టీజర్ లో నవీన్ తన ప్రత్యేక కామెడీతో ప్రేక్షకులను నవ్వించే విధంగా ఉండగా, సినిమా వైబ్స్ మరియు పాత్రపై రుచికరమైన సంకేతాలను ఇచ్చారు. ఈ చిత్రంలో నవీన్ ముకేష్ మామయ్య అనే పాత్రలో నటిస్తున్నాడు, ముద్దుల కామెడీతో తనకంటూ ప్రత్యేకమైన ముద్ర వేసేందుకు సిద్ధమయ్యాడు. తన స్టైల్‌లో నవీన్ వాగ్ చేయడం మరియు "నీకు వద్ద రిచార్జులు" అనే డైలాగ్‌తో నవ్వులను తెప్పించడం వలన ప్రేక్షకులకు మంచి అనుభూతి లభిస్తుంది. ఇప్పటికే నవీన్ కొన్ని నెలల క్రితం యాక్సిడెంట్‌కు గురయ్యాడు, అయితే, దానినించి కోలుకున్న ఆయన మళ్లీ సినిమాలు చేస్తూ, నటనలో తన ప్రత్యేకతను చూపిస్తున్నాడు. ఈ చిత్రానికి సంబంధించిన తాజా టీజర్, కొత్త అంచనాలను పెంచేలా ఉంది. "అనగనగా ఒకరాజు" సినిమా, నవీన్ పోలిశెట్టి అభిమానులకు ఓ కొత్త హిట్ కావాలని అనిపిస్తోంది. ఇంతకు ముందు "జాతిరత్నాలు" మరియు "మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి" వంటి సినిమాలతో తన కెరీర్‌ను కొత్త దారిలో కొనసాగించిన నవీన్, ఇప్పుడు "అనగనగా ఒకరాజు"తో మరింత ప్రాధాన్యం పొందబోతున్నాడు.

## సత్యం సుందరం ఆ 18 నిమిషాల కథ ఏంటి..?



కార్తీ అరవింద్ స్వామి కలిసి నటించిన సినిమా మేయలగన్. 96 ఫేమ్ ప్రేమ్ కుమార్ ఈ సినిమాను డైరెక్ట్ చేశారు. ఈ సినిమాలో కార్తీ, అరవింద్ స్వామి ఇద్దరు కూడా తమ బెస్ట్ యాక్టింగ్ తో మెప్పించారు. కార్తి ఎప్పటిలానే తన అమాయకత్వంతో అదరగొట్టేయగా అరవింద్ స్వామి కూడా మొహమాటస్తుడిగా మెప్పించాడు. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ భలే ఎంటర్టైన్ చేసింది. ఐతే సత్యం సుందరం సినిమా థియేటర్ లో జస్ట్ ఓకే అన్నట్టుగా ఆడింది. సినిమా ఓటీటీ రిలీజ్ అయ్యాక ఆహా ఓహో అద్భుతం అనేశారు. అంతేకాదు సినిమాలో 18 నిమిషాల సీన్ ఒకటి ఉందని దాన్ని యాడ్ చేయమని ఓటీటీలో సినిమా చూసిన వారు మెసేజ్, కాల్స్ చేస్తున్నారు. ఐతే సినిమా థియేటర్ లో ఉన్నప్పుడు చూడకుండా ఓటీటీలో వచ్చాక చూసి అడుగుతున్నారని అన్నారు. ఐతే సత్యం సుందరం సినిమాలో 18నిమిషాల సీన్ ఉందని ప్రేమ్ కుమార్ వెల్లడించారు. ఐతే కొన్ని సినిమాలు లెంగ్త్ ఎక్కువ అని ట్రిమ్ చేసి ఆ తర్వాత యూట్యూబ్ లో డిలీటెడ్ సీన్స్ రిలీజ్ చేస్తుంటారు. కానీ సత్యం సుందరం సినిమాలో అలా 18 నిమిషాల సీన్స్ ఉన్నాయట. ఐతే అది థియేటర్ లో వేయలేదుకనీసం ఓటీటీలోఅయినా వేస్తే బాగుండేది కదా అని అంటున్నారట. ఈమధ్య ఎక్కువ శాతంసినిమాలు థియేట్రికల్ వెర్షన్ వదిలి ఓటీటీలోచూసి సూపర్ అంటున్నారని అదేదో థియేటర్ లోనే చూస్తే సినిమా కమర్షియల్ సక్సెస్ అవుతాయని అన్నారు ప్రేం కుమార్. తన సినిమా కాబట్టి ప్రేమ్ కుమార్ ఇలా చెప్పడం కాదు దాదాపు ప్రతి డైరెక్టర్ ఇలానే ఓటీటీలో రిలీజ్ అయ్యాక చూసి బాగుందని సోషల్ మీడియాలోప్రచారం చేస్తున్నారు కానీ థియేట్రికల్ రిలీజ్ టైం లో మాత్రం స్కిప్ చేస్తున్నారు. ఈ విషయంపై ఒక్కొక్కరిది ఒక్కో వెర్షన్ కాగా సత్యం సుందరం సినిమా డైరెక్టర్ మాత్రం ఇలా డైరెక్ట్ గానే ఆడియని అనేస్తున్నాడు. ఇక తను ప్రస్తుతం 96 సీక్వెల్ కథను సిద్ధం చేస్తున్నారు. 96 తర్వాత దాదాపు ఆరేడేళ్లు టైం తీసుకున్న ప్రేమ్ కుమార్ తర్వాత సినిమాకు మాత్రం అంత టైం తీసుకునే అవకాశం లేదని తెలుస్తుంది. ప్రేమ్ కుమార్ 96 సీక్వెల్ అనగానే ఆ సినిమా లవర్స్ అంతా కూడా సూపర్ ఎగ్జైట్ అవుతున్నారు. మరి సీక్వెల్ లో కూడా విజయ్ సేతుపతి, త్రిష నటిస్తారా లేదా వేరే వాళ్లని తీసుకుంటారా అన్నది తెలియాల్సి ఉంది.

## అల్లు అర్జున్‌తో నన్ను పోల్చకండి : అమితాబ్ బచ్చన్





పుష్ప 2 సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌పై బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ మరోసారి ప్రశంసలు కురిపించారు. ఇప్పటికే అల్లు అర్జున్‌పై పలు సందర్భాల్లో బిగ్ బీ ప్రశంసలు కురిపించగా.. తాజాగా మరోసారి బన్నీ గురించి అమితాబ్ మాట్లాడారు. 15 ఏండ్లుగా 'కౌన్ బనేగా కరోడ్‌పతి' ప్రోగ్రామ్‌కు అమితాబ్ హోస్ట్‌గా వ్యవహరిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ షో 16 సీజన్ రీసెంట్‌గా ప్రసారమవుతోంది. ఈ షో తాజా ఎపిసోడ్‌లో కోల్‌కతాకు చెందిన ఓ గృహిణి కంటెస్టెంట్‌గా హాజరు అయ్యింది. అయితే షోలో భాగంగా అమితాబ్‌తో మాట్లాడుతూ.. తనకు అల్లు అర్జున్, అమితాబ్ అంటే ఇష్టమని తెలిపింది. దీనికి బీగ్ బీ స్పందిస్తూ.. నేను కూడా అల్లు అర్జున్‌కి అభిమానిని. ఆయనతో నన్ను పోల్చవద్దు. ఆయన నటించిన పుష్ప 2 చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా మీరు చూడకపోతే వెంటనే చూసేయండి తాను ఎంతో టాలెంటెడ్ యాక్టర్. తనకు వచ్చిన గుర్తింపులన్నిటికీ పూర్తి అర్హుడు అంటే బిగ్ బీ చెప్పుకోచ్చాడు.

### అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

సంధ్య థియేటర్ ఘటనలో టాలీవుడ్ యాక్టర్ అల్లు అర్జున్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి కోర్టు విచారణ చేపట్టింది. ఈ విచారణకు అల్లు అర్జున్ వర్చువల్‌గా హాజరయ్యాడు. ఈ వ్యవహారంలో కౌంటర్ దాఖలు చేసేందుకు పీపీ కోర్టును సమయం కోరారు. ఈ కేసులో తదుపరి విచారణను కోర్టు వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. గతంలో విధించిన 14 రోజుల రిమాండ్ నేటితో ముగియనుంది. అయితే ఇదే కేసులో అల్లు అర్జున్‌కు హైకోర్టు ఇప్పటికే మధ్యంతర బెయిల్ ఇచ్చింది. పుష్ప2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొకిసలాట ఘటనపై అరెస్టయిన అల్లు అర్జున్‌కు ఈ నెల 13న హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. నాలుగు వారాలపాటు ఈ బెయిల్‌ను మంజూరుచేసిన కోర్టు రూ. 50 వేల వ్యక్తిగత బాండ్లు చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్‌కు సమర్పించాలని ఆదేశించింది.

## మనం చేయగలం.. ట్రెండింగ్‌లో సమంత మార్నింగ్ మోటివేషన్




కష్టతర సమయాల్లో ఎలా ఉండాలో కొంతమంది సెలబ్రిటీలను చూసి నేర్చుకోవచ్చు. అలాంటి వారి జాబితాలో టాప్‌లో ఉంటుంది చెన్నై సుందరి సమంత . సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ భామ ఎప్పటికప్పుడు ఏదో ఒక పోస్ట్‌తో ఫాలోవర్లు, అభిమానుల్లో జోష్ నింపుతూంటుంది. తాజాగా ఉదయాన్నే మోటివేషన్ క్లాసులు చెబుతోంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్ట్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. మార్నింగ్ మోటివేషన్.. మనం చేయగలం సామ్ మీ కలలను ఫాలో అవండి.. వాటికి మార్గం తెలుసు.. కొటేషన్‌ను హైలెట్ చేస్తూ.. బహుశా చూస్తూ కూర్చోవడం మంచిది. లేదంటే కాసేపు వేచి ఉండవచ్చు. బిజీ ప్రపంచంలో మీకు కావలసిందల్లా సాధారణ జీవితం. ప్రణాళిక లేకపోవడమనేది కూడా ప్రణాళికలో భాగమే కావచ్చు.. చక్కర్లు కొట్టడానికి.. హ్యాపీ హాలీడేస్ అంటూ క్యాప్షన్ ఇచ్చింది. సమంత ఓ వైపు బెడ్‌పై దుప్పటి కప్పుకొని హాయిగా నిద్రపోతున్న స్టిల్.. మరోవైపు వర్కవుట్ స్టిల్‌ను షేర్ చేయగా.. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గతేడాది శాకుంతలం, ఖుషి సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది సామ్. ఆ తర్వాత హిందీలో వరుణ్ ధవన్‌తో సిటడెల్ వెబ్‌సిరీస్‌లో నటించింది. ఈ ప్రాజెక్టు తర్వాత సామ్ నుంచి కొత్త సినిమా ప్రకటన రావాల్సి ఉంది.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.